305429

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	విదేశాలు	
	రూ. పై.	రూ. పై.
3 నెలకు	9-75	10-40
6 నెలకు	19-50	20-80
12 నెలకు	39-00	41-60

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
మంగళవారం
30-10-1979
THE ANDHRA PATRIKA
(Regd. No. H/HD 231)
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 207
పుటలు : 6
వెల : 30 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

జనతా (ఎస్) లోక్‌దళ్ పేరు వాడుకోరాదు: పక్‌ధర్ తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో "లోక్‌దళ్" పేరును జనతా (ఎస్) వాడుకోవడాన్ని ఎలెక్షన్ కమీషన్ నిషేధించింది.

"లోక్‌దళ్" ఏర్పాటుతో "జనతా"(ఎస్) లేదని, ఆపార్టీవుందని, గనుక జనతా (ఎస్) తన అభ్యర్థుల నామినేషన్‌లను జనతా (ఎస్) పేరుతోనే వేయవలసి వుంటుందని ఆయన తన ఆదేశంలో తెలియజేశారు.

లోకదళ్ పేరుతో కొత్తపార్టీ అవతరణలో ఏర్పాటయినదనడం సరి కాదని కూడా సిపార్టీ వాదించింది. జనతా(ఎస్)తో లంగ్వదాలు సామాన్య జనానికి అర్థం కావనే ఉద్దేశ్యంతో దీనిని అందరికీ అర్థమయ్యేవిధంగా లోక్‌దళ్‌గా అనువదించడం జరిగిందని ఈ అఫిడవిట్‌లో తెలియజేశారు.

అయితే జనతాపార్టీ తరపు న్యాయవాది శ్రీ పి. ఎన్. లేఖి ఈ వాదనను ఆక్షేపణ చేశారు. ఇంగ్లీషులో జంటా అనే పదం వుంది గాని, జనతా లేదని, జనతా అనేది హిందీ పదమేనని చెప్పారు.

ఎన్నికల కమిషన్ జాతీయ పక్షంగా గుర్తించిన జనతా (ఎస్) లోక్‌దళ్ ఆవిర్భవించడంలో లేకుండా పోయిందని, అందువల్ల దుష్ప్రచారపు రైతు చిహ్నాన్ని లోక్‌దళ్ వినియోగించు కోదాన్ని అనుమతించరాదని శ్రీ లేఖి అభ్యర్థించారు.

రాష్ట్రంలో

విశాఖపట్నం, అక్టోబరు 29: లోకసభకు రాష్ట్రంనుండి లోకదళ్ పోటీ చేసే అభ్యర్థుల జాబితాను తయారు చేసేందుకు హైదరాబాద్‌లో నవంబర్ 31న లోకదళ్ రాష్ట్ర ఎన్నికల సంఘ సమావేశం జరుగుతుందని శ్రీ జి. లచ్చన్న చెప్పారు.

ఎన్నికల సంఘం సభ్యులంతా ఆ సమావేశానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏశ్రమప్రభుత్వంరాదు: చంద్రశేఖర్

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రాజకీయ పరిస్థితి మారుతూ వస్తోందని, గడచిన మూడు వారాలలో కనిపించిన సూచనలను బట్టి జనతా పార్టీకి ప్రజలలో అధిక సంఖ్యాకుల మద్దతు లభించ గలదనిపిస్తోందని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

వోటర్లు ఎంపిక చేసుకోవడానికి పున్న అవకాశాలు చాలా పరిమితమైనవి అయిన అన్నారు. వారు వోటు ఏర్పాటు ఇందిరా కాంగ్రెస్‌కో, లేదు జనతా పార్టీకో మాత్రమేనని, ప్రజలు ప్రతి పరిక స్వేచ్ఛను కోరు కుంటారని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాంను ప్రధానమంత్రి చేయడానికి శ్రీ చంద్రశేఖర్ నిరాకరించారని ఆయన అవసరం లేదని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ శ్రీమతి ఇందిరా గాంధికి సలహా ఇచ్చారు.

శ్రీ జగ్‌జీవన్‌రాంను ప్రధాన మంత్రి చేయాలనే ఉబలాటం ఉంటే బహిరంగంగా జనతా పార్టీని సమర్థించడం ఉత్తమమని శ్రీ చంద్రశేఖర్ విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధికి సూచించారు.

శ్రీమతి ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన దుష్కృత్యాలను ప్రజలు మరచిపోయేటట్లు జనతా పార్టీ పనిని తక్కువ స్థాయిలో నడుపుతున్నదని ఆయన చెప్పారు. ఈవిధంగా జనతా పార్టీని పరోక్షంగా సహకరిస్తున్నందుకు శ్రీ చంద్రశేఖర్ లేమను శ్రీమతి ఇందిరా గాంధిని అభినందించారు.

పత్రికలకు సమాచారశాఖ మంత్రి హితవు

హైదరాబాదు, అక్టోబరు 29: [illegible] ఆవిర్భావ కార్యక్రమాలను పురస్కరించి, కేవలం సత్యదూరమయినవార్తలే ప్రచురించే దోరణిని విడనాడి పక్షాలలో వార్తా పత్రికల పాత్రులను కాపాడుటానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధ వహిస్తుందని మంత్రి, ప్రజా సంబంధాల శాఖ మంత్రి శ్రీమతి టి. పరోజినీ పుల్లారెడ్డి స్పష్టం చేశారు.

ఉస్మానియా జర్నలిజం అసోసియేషన్‌కు ఆమె విశ్వ విద్యాలయంలో ప్రారంభోత్సవం చేస్తూ హైదరాబాదు అన్నారు.

పత్రికలకు ప్రకటనలు ఇవ్వడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై కొన్ని పత్రికలలో వస్తున్న విమర్శలకు ఆమె జవాబు ఇస్తూ, రాష్ట్రంలో ఏమైనా సమస్యలు సరమైనంత మంది విద్యార్థులకు ఈ విశ్వ విద్యాలయంలో శిక్షణ నివ్వడానికి ప్రభుత్వం సంసిద్ధమయిందని విశ్వ విద్యాలయం వైస్— చాన్సలర్ శ్రీ జి. రాంరెడ్డి అధ్యక్షోపన్యాసంలో కోరారు.

విశ్వ విద్యాలయం ప్రసారం, జర్నలిజం, కళాధిపతి శ్రీ ఎస్. బషీరుద్దీన్ ఖాసా సుబ్బారావు అవార్డు ఉద్దేశ్యాలను వివరించారు.

అవార్డు గ్రహీత శ్రీ హసన్ కృతజ్ఞతలు చెప్పారు, తొలుత ఉస్మానియా జర్నలిజం అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. ఎస్. రాజు స్వాగతం చెప్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. ఆర్. విశ్వనాథ్ వందన సమర్పణ చేశారు. (హి. స.)

బాలుడి బులబాటం: బాలిక బలి

కుదపికి, అక్టోబరు 29: పదకొండేళ్ళ అబ్బాయికి ఆరేళ్ళ అమ్మాయిపై మోజు పుట్టింది. సైకిలు మీద ఎక్కించుకున్నాడు. కొంతకాలం భాగీగావున్న ఒక చాటామందు దించాడు. గదిలోకి తీసుకువెళ్లాడు. గుద్దలూడదీశాడు. అంతవరకూ బాగానే సాగింది. ఆ తరువాత అబ్బాయి తన బులబాటం తీర్చుకోవటానికి ఉపక్రమించాడు. అమ్మాయి కేపుమంది. అరవటం మొదలు పెట్టింది. అబ్బాయికి ఏమీ చేయాలో తెలియలేదు. రెండు చేతులతో అమ్మాయి గొంతు పట్టుకున్నాడు. గట్టిగా నులిపివేశాడు. అమ్మాయి అరపులు ఆగిపోయాయి. అంతేకాదు. శ్వాస కూడ ఆగిపోయింది. దిగంబరిగా పడి వున్న ఆరేళ్ళపాపను అలానే వదిలేసి అబ్బాయి లేచాడు. దులుపుకొని వెళ్ళిపోయాడు.

ఇది జరిగింది శుక్రవారం. ఆది వారంనాటికల్లా పోలీసులు అబ్బాయిని పట్టుకున్నారు. నాకేమీ తెలియదని అతడు బుకాయించాడు.

"మాకు తెలుసులేవోయ్. ఆ గదిలో నీ బూటు ముద్ర లున్నాయి. నీవు శుక్రవారంనాడు ఆ అమ్మాయితో ఆడుకోడం, ఆ తరువాత సైకిలుపై ఎక్కించుకొని వెళ్ళటం చూచిన వాళ్ళు మాకు చెప్పారు" అన్నారు పోలీసులు.

అబ్బాయి నీళ్లు కారిపోయాడు. "అంతా నిజమే" అన్నాడు.

పాప పేరు మోషికోసుమీ. అబ్బాయి స్నైపర్ కావడంవల్ల జపాన్ పోలీసులు అతడి పేరును మాత్రం గోప్యంగా ఉంచారు.

కళాదర్శనం

"అ పార్టీ యూ ఈ పార్టీయా అంటూ ఆలోచన పెట్టుకోవద్దు- ఇండిపెండెంటుగా నిలబడండి బి. పి. తగ్గుతుంది అన్నాడు డాక్టర్!"

ఒంగోలువరకు బీబీనగర్ నడికుడి మార్గం పొడిగింపు

మిర్యాలగూడ, అక్టోబరు 29: ఒంగోలువరకు బీబీనగర్— నడికుడి రైలు మార్గాన్ని పొడిగించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని రోడ్డు, భవనాల పి. డబ్ల్యు. డి. శాఖ మంత్రి శ్రీ లోకయ్య వెల్లడించారు.

బీబీనగర్— నడికుడి రైలుమార్గాన్ని త్వరగా పూర్తిచేసే విషయం గురించి, గుంటూరు— మాచెర్ల బ్రాడ్‌గేజు మార్గం విద్యుద్దీకరించే విషయం గురించి నవంబరు 7 వ తేదీన రైల్వే అధికారులతో సంప్రదించగలమని ఆయన హామీ ఇచ్చారు.

స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ మిర్యాలగూడ డివిజన్‌లో మిర్యాలగూడా మంచి కొడక్, రాడపల్లి, నెదిపూర్ వరకు రు. 90 లక్షల వ్యయంతో మూడు రోడ్డు వంతెనలు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక జాలియరు కళాశాలకు అదనపు భవనం నిర్మించగలమని శ్రీ లోకయ్య హామీ ఇచ్చారు. కాంగ్రెసు నుంచి తాము రాజీనామా చేయటానికి దారి తీసిన కారణాలను ఆయన వివరించారు.

రాష్ట్రంలోని అన్ని స్థానాలకూ జనతా పార్టీ పోటీచేసే అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 29: కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదానికి సిఫార్సు చేయడానికి అభ్యర్థులను నవంబర్ 9 వ తేదీన జరిగే ఎన్నికల సంఘ సమావేశంలో ఎంపిక చేయడం జరుగుతుందని రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ సి. బాబూరెడ్డి చెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనతాపార్టీ దేశంలో ఎన్నికల సంఘం అధికారం చేయాలంత్రం ఇక్కడ సమావేశమై, రాబోయే లోకసభ ఎన్నికలలో ఏ ఇతర పార్టీలతో పొత్తులకు సంబంధించిన సర్దుబాట్లనుగూర్చి సంప్రదించడానికి నిరాకరించినట్లు శ్రీ బాబూరెడ్డి సోమవారం ఇక్కడ సంవిధాన ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జనతాపార్టీ 42 స్థానాలకు పోటీ చేయాలనే విషయాన్ని పరిశీలించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల శ్రీ జగ్‌జీవన్‌రాం పర్యటనవల్ల బలపడిన వర్గాలలో ముఖ్యంగా హరిజనులలో జనతా పార్టీకి అనుకూలంగా మార్పు వచ్చిందని ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. కీలకమైన రాయే ఎన్నికల్లో జనతాపార్టీకి విజయావకాశాలు బాగా మెరుగైనట్లు ఆయనపేర్కొన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం తిరిగి బహుశా నవంబర్ మాసాంతం లేదా డిసెంబరులో రాష్ట్రంలో సర్వత్రా పర్యటించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని శ్రీ రెడ్డి జవాబుగా చెప్పారు.

రాష్ట్రంలోని 42 నియోజక వర్గాలకు మొత్తం 220 దరఖాస్తులు వచ్చాయనీ, జనరల్ స్థానాలకు హరిజనులుకాని అభ్యర్థులు వచ్చాయనీ, క్రైస్తవులనుండి కూడా దరఖాస్తులు వచ్చాయని శ్రీ రెడ్డి చెప్పారు. ప్రస్తుత శాసన సభ్యులు ఇద్దరినుండి లోకసభకు పోటీ చేసేందుకు దరఖాస్తులు అందినట్లు ఒక విలేకరి ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు.

జైపాల్ రెడ్డి ఫిర్యాదు

రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం నిధుల సమీకరణకు ఉపయోగించబడుతోందనీ, ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అధికార సమావేశాల్లో ప్రతిపక్షాలను, రాజకీయ ప్రత్యర్థులను తీవ్రంగా విమర్శిస్తున్నారనీ, ఈ విషయమై రాష్ట్ర జనతాపార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నదని శాసనసభలో జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి తెలియజేశారు.

శ్రీ జైపాల్ రెడ్డి సోమవారం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అంతా అధికారపక్షానికి సహాయం చేయడంలో నిమగ్నమయి వున్నదనీ, ప్రభుత్వ శాఖలలోని ప్రతి అధికారికి నిధుల సమీకరణలో కోటాలు నిర్ణయించబడ్డాయని చెప్పారు.

సిమెంటు పంపిణీని రాష్ట్ర వాణిజ్య సంస్థకు అప్పచెప్పిన పర పట్ల సరాసరి వక్రమైందనీ, అయితే ప్రస్తుత టర్న్‌కు సిమెంటు స్టాకిస్టులకు కేటాయించే ప్రతి టన్నుకు రు. 15 వంతున స్టాకిస్టులు చెల్లించాలనే ఒప్పందంపై ప్రతి టన్నుకు రు. 15 చొప్పున సిమెంటు స్టాకిస్టులు కమీషన్‌కు పంచిందని శ్రీ రెడ్డి వివరించారు. ఈ టర్న్‌లో ఒక లక్ష 40 వేల టన్నుల సిమెంటు అధికంగా ఉంటుందనీ, దీనివల్ల రు. 21 లక్షల సొమ్ము రాగలదని ఆయన అన్నారు. ఈ సొమ్ము అసోసియేషన్ ద్వారా మామూలు చేయబడుతోందని ఆయన ఆరోపించారు.

విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

హైదరాబాదు, అక్టోబరు 29: ఆ. ఉ. విద్యార్థి పరిషత్ నాయకత్వాన పురోగింపుగా వచ్చిన విద్యార్థులు రాజభవన్ సమీపాన పోలీసులపై రాళ్ళు రువ్వగా వారిపై బాష్పవాయువు ప్రయోగం జరిగింది. రాళ్ళు విసిరినప్పుడు ఒక అసిస్టెంట్ కమీషనరును, ఒకసబ్‌ఇన్స్పెక్టరు గాయపడ్డారు.

ప్రత్యేక ఏర్పాటు కావుమని ఇంజనీరింగు కళాశాల యూనియన్ రాష్ట్ర చీఫ్ ఇన్ సమీపాన విద్యార్థులు గవర్నరుకు నినాదాలు సమర్పించాలని ఏర్పాటు. గవర్నరు వారిని కలుసుకోవడానికి బయటకు రారని చెప్పగా వారు రాళ్ళు రువ్వారని, అందుకనే పోలీసులు బలప్రయోగం జరిపి, బాష్పవాయువు వదిలారని చెప్పబడుతున్నది.

హింసాస్థాన్ సమాచార్ ఇలాతెలుపుతోంది :—

పోలీసులు ఈ అనూహ్య చర్యకు విరక్తులయి విద్యార్థులందరూ తరగతులను బహిష్కరించారని అఖిల భారత విద్యార్థి పరిషత్ నిర్ణయిస్తోంది.

అనంతరం గవర్నర్ విద్యార్థి ప్రతినిధులను కలుసుకుని మాట్లాడటానికి సమ్మతించారని పోలీసులు విద్యార్థులపైలాఠీ ప్రయోగం జరుపడం పట్ల సానుభూతి వ్యక్తం చేశారని విద్యార్థి పరిషత్ తెలియ జేసింది.

ఈ ఇంజనీరింగ్ కళాశాలలో నిధుల క్రింద విరాళాలు సేకరిస్తున్నందు వల్ల పేద విద్యార్థులు విద్యా సౌకర్యాలుకోల్పోయి ధనికులకే ఆకళాశాలలో స్థానం లభిస్తుందనే విద్యార్థి పరిషత్ తెలిపింది.

ఈ విరాళాల రూపేణా ఒక కళాశాల ఇంత మొత్తం 110 లక్షలు సేకరించిందని ఈ పద్ధతిని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరింది.

నేడే విద్యారుల ఊరేగింపు

హైదరాబాదు, అక్టోబరు 29: విద్యా సంస్థలలో పెరిగిపోతున్న అవినీతి అంగట్లోని తవ్వాని, ప్రజాస్వామ్య వ్యవస్థ లేక పద్ధతులను అంత మొందించాలని, కోరుతూ 10వేల మంది విద్యార్థులు పదివాలయానికి పూరేగింపుగా వెడతారు.

ఉదయం 11 గంటలకు కోఠీలోని గాంధి జ్ఞాన మందిరం వద్దనుండి పూరేగింపు ప్రారంభమై పదవాలయం వద్దకు చేరుకుంటుంది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శ్రీ అతుల్ కుమార్ అంజాన్, ఇతరులు ప్రసంగిస్తారు. ముఖ్య మంత్రికి ఒక వినతిపత్రాన్నికూడా సమర్పిస్తారు.

ఏ. ఐ. ఎస్. ఎస్. రాష్ట్ర కవ్వుంలు ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసులు— నాయుడు విద్యార్థులను ఆదిత సభ్యులో పూరేగింపులో పాల్గొన వలసిందని విజ్ఞప్తి చేశారు.

యూనివర్శిటీ ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 29: వైశ్య భారతి హైదరాబాదుతో స్థాపించ బలపెట్టిన వెల్దాలజీ సంస్థ ఉస్మానియా విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉండటానికి ఇంతవరకు దరఖాస్తులు రాలేదని ఉస్మానియా విశ్వ విద్యాలయం స్పష్టం చేసింది.

వెల్దాంజి కళాశాల ఉస్మానియా యూనివర్శిటీకి అనుబంధంగా ఉండరాదని డిమాండ్ చేస్తూ వైస్‌చాన్సలర్‌కు విద్యార్థులు మహజరు సమర్పించారు.

"ఈ విషయాన్ని విశ్వ విద్యాలయం తనిఖీ సంఘం పరిశీలించకముందే అనుబంధ సంస్థగా ఉండటం, ఉండకపోవటం అన్న అంశం ఉత్పన్నం కాదు." అని యూనివర్శిటీ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన తెలిపింది. యూనివర్శిటీ అధికారులకు విద్యార్థుల విజ్ఞప్తులను తెలియ జేయటం జరుగుతుందని కూడా ఆ ప్రకటన పేర్కొంది.

గూండా వ్యతిరేక ఆర్డినెన్సు జారీ

హైదరాబాదు, అక్టోబరు 29: సమాజ శ్రేయస్సుకు భంగం కల్గించే సంఘ వ్యతిరేక కార్యకలాపాలను, ఇతర కార్యక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక అధికారాలు కల్గిస్తూ గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు క్రింద వ్యక్తులకు గాని, అక్రమంగా ప్రమాదం లేదా హాని చేయు రహస్యపెట్టిన, సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న గూండాలను ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు జిల్లా బయటకు పంపించే అధికారం, పోలీసు కమీషనర్‌కు, జిల్లా మేజిస్ట్రేట్‌కు ఉంటుంది. గూండాల చర్యలను అరికట్టే అధికారం కూడా పోలీసు కమీషనర్‌కు, జిల్లా మేజిస్ట్రేట్‌కు ఈ ఆర్డినెన్సు ద్వారా లభిస్తుంది. ఈ ఆర్డినెన్సు క్రింద ఉత్తర్వులు ఉల్లంఘించిన వారికి ఆరు నెలల నుంచి 3 ఏళ్ళవరకు కఠిన కారాగార శిక్ష రు. పెయ్య నుంచి రు. 3 వేలవరకు జరిమానా విధించబడును.

రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 21 లకలు పెరుగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29: 1978 శాసనసభ ఎన్నికలకంటె, ఇప్పుడు జరిగే లోకసభ ఎన్నికల్లో అదనంగా 21 లక్షల మంది వోటర్లు తమ వోటు హక్కు వినియోగించుకునే అవకాశం ఏర్పడినట్లు ఎన్నికల శాఖ తాత్కాలిక అంచనాలల్లో తెలియవచ్చింది.

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ దిల్ సుక్‌రామ్ నేటి ఉదయం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, 1978 శాసనసభ ఎన్నికలలో రాష్ట్రంలో 284 లక్షలమంది వోటర్లు ఉండగా, ఇప్పుడు తయారు చేసిన వోటర్ల జాబితా ముసాయిదావల్ల 305 లక్షల మంది వోటర్లు వున్నట్లు అంచనా వేయబడిందని అన్నారు. ఈ పెరుగుదల 7.3 శాతం వుంది. 1977 లోకసభ ఎన్నికల్లో రాష్ట్రంలో 276 లక్షల మంది వోటర్లు ఉన్నారు.

వోటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, అభ్యంతరాలు తెలియజేసే గడువు నవంబర్ 3 వ తేదీ వరకు వుందని ఆయన చెప్పారు. 1977 లోకసభ ఎన్నికల జాబితాల ప్రతి పరిధిపై ఇప్పుడు అనుబంధ జాబితాలను చేర్చి తాత్కాలిక వోటర్ల జాబితాను గత 19 వ తేదీకి పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రజా సహకారం బాగా వున్నందున సక్రమంలో వోటర్ల జాబితాలు తయారు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు అందజేసిన సహకారానికి ఆయన కృతజ్ఞత తెల్పారు.

రాష్ట్రంలో లోకసభ ఎన్నికలు ఒకరోజు లేక రెండు రోజులు జరపాలా అన్న విషయం ఒకటి రెండు రోజుల్లో తేలగలదని ఆయన చెప్పారు.

లోకసభ ఎన్నికలతోపాటు గద్వాల, మహబూబ్‌నగర్, పెద్దూరి, కోయిలకుంట శాసన సభ స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతాయని శ్రీ దిల్‌సుక్‌రామ్ పేర్కొన్నారు.

నవంబర్ 14 వ తేదీకి ఖరారు అయిన వోటర్ల జాబితా ముద్రణ పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

తాము జరిపిన పర్యటనలో ప్రజలు ఉత్సాహంతో వోటర్లుగా చేరుతున్న ఉదంతాలు తెలియవచ్చాయనీ, ముఖ్యంగా గిరిజనులు సైతం వోటర్లుగా నమోదు చేసుకోవానికి ముందుకు వస్తున్నారని శ్రీ దిల్ సుక్‌రామ్ వివరించారు.

హాస్టల్స్‌లో విద్యార్థులు, వార్డెన్‌ల తీరుపై హెచ్చరిక

నెల్లూరు, అక్టోబరు 29: రెవెన్యూ మంత్రి శ్రీ జవార్దన రెడ్డి కావలిలో నిన్న గిరిజన సంక్షేమ హాస్టల్స్‌కు శంకుస్థాపన చేస్తూ, కొంత మంది విద్యార్థులు తమ రాజకీయ ప్రయోజనాలకోసం ప్రభుత్వ ఖర్చుతో హాస్టల్స్‌లో ఉంటున్నారనీ, వీరు తమ కాలాన్ని పూర్తిగా రాజకీయ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారనీ హెచ్చరించారు. కొంతమంది వార్డెన్‌లు గూండాలుగా కూడా మారుతున్నారు.

పాంథిక సంక్షేమ పథకాల అమలులో సహకరించమనేదిగా స్వచ్ఛంద సంస్థలను కోరుతూ, ప్రభుత్వం ఒక్కటే ఈ పథకాలను అమలు చేయలేదన్నారు. ఈ హాస్టల్స్‌ను విద్యా సంస్థలుగా తీర్చిదిద్దాలనికోరారు. ఇక్కడ ఉండే విద్యార్థులకు, వారిని చూడడానికి వచ్చే తల్లిదండ్రులకు తగు సదుపాయాలు కలుగచేయాలని సూచించారు. (స్వ. వి.)

చవాన్ బర్తరఫ్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రాజధానిలో శాంతి, భద్రతలను పరిరక్షించే విషయంలో పూర్తిగా విఫలమయిన నందుకు రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను బర్తరఫ్ చేయాలని జనతాపార్టీ నాయకుడు, ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ ప్రధాన సచేతక్ శ్రీ ఇందర్ మోహన్ భరద్వాజ, జనతాపార్టీ ఢిల్లీ శాఖ కార్యవర్గ సభ్యుడు శ్రీ పి.కె.వాండ్‌లే కోరారు.

మొదట ఇందిర, ఆ తరువాత చరణ్ వల్ల ప్రజాస్వామ్యానికి ప్రమాదం: రాం ఆరోపణ

ప్రయాగ, అక్టోబర్ 29: పెట్టుబడిదారీ వ్యవస్థ విధానాలను ఇంత కాలం అధికారంలోఉన్న నాయకులు అమలు పరించడంవల్లనే దేశంలోని పేదలకు, బలహీన వర్గాలవారికి తీరని అన్యాయం జరిగిందని, ఇట్టి అన్యాయాన్ని అరికట్టి పేదల సమస్యలకు కృషి చేయడానికి జనతాపార్టీ కృత నిశ్చయంలో ఉందని జనతా పార్టీ నాయకుడు శ్రీ జగ్‌జీవన్‌రాం లుక్కడ జరిగిన ఒక సభలో అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, దేశాన్ని సమృద్ధివంతం చేసి, శోషణ రహిత సమాజాన్ని స్థాపించి పేదలు, బలహీనవర్గాల సముద్ధరణకోసం పాటు పడటమే జనతాపార్టీ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు యువకులు కృషిచేయాలని శ్రీ జగ్‌జీవన్‌రాం స్వరూపరాణి పార్కులో ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ యువతరానికి పిలుపు ఇచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధి కారణంగా దేశంలో ప్రజాస్వామ్యానికి మొదటిసారి ముప్పు వాటిల్లిందని, అనంతరం ప్రధాని పదవి నధిష్ఠించి పార్టీలను ఫిరాయించిన వారి ద్వారా రెండవసారి ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు వాటిల్లిందని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీమతి ఇందిరా గాంధి గత 1971 ఎన్నికలలో అత్యధిక మెజారిటీ లభించిందని, అయితే అనంతరం 1974 ఎన్నికలలో ఆమె రాజకీయ పరిస్థితులు తారుమారై 1977 ఎన్నికలలో ఆమె పేరు వామరూపాలు లేకుండా తొలంపోయిందని శ్రీ రాం వ్యాఖ్యానించారు.

పచ్చే లోకసభ ఎన్నికలు వాయిదా పడగలవని వ్యాఖ్యానిస్తూ సరంతులు సందర్భంగా పోలిస్టాన్ విషయాన్ని ప్రస్తావిస్తూ, భారత దేశంతో ఏ సందర్భంలోనైనా, ఏ విషయంలో నైనా చెలగాటం ఆడితే ఎదురయ్యే ఫలితాలు ఎలా ఉంటాయో పాకిస్తాన్‌కు బాగా తెలుసునని, అయితే భారత దేశంలోని పాలకులకు ఎన్నికలు వాయిదా వేయడానికి అనువైన సాకులు లభించే అవకాశాలు లేవని ఆయన చెప్పారు.

జనతాపార్టీ టిక్కెట్టుపై 1977 ఎన్నికలలో గెలిచి ప్రజా ద్రోహానికి తలపడ్డారని, ఇది భారత రాజకీయ పరంపరకే తీరని కళంకమని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతిపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. ఈ ఎన్నికలలో దాదాపు 190 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని ఆయన చెప్పారు.

జనతాపార్టీని వదిలివెళ్లినవారు మరలా జనతాపార్టీ(యస్)ను స్థాపించారని, అసలు తరం అది లోకదళ్‌గా మారినదని, భారతీయ లోకదళ్‌లోని భారతీయ పదాన్ని తీసివేసి నిర్ణయింపబడ్డాయని చెప్పారు.

సిమెంటు పంపిణీని రాష్ట్ర వాణిజ్య సంస్థకు అప్పచెప్పిన పర పట్ల సరాసరి వక్రమైందనీ, అయితే ప్రస్తుత టర్న్‌కు సిమెంటు స్టాకిస్టులకు కేటాయించే ప్రతి టన్నుకు రు. 15 వంతున స్టాకిస్టులు చెల్లించాలనే ఒప్పందంపై ప్రతి టన్నుకు రు. 15 చొప్పున సిమెంటు స్టాకిస్టులు కమీషన్‌కు పంచిందని శ్రీ రెడ్డి వివరించారు. ఈ టర్న్‌లో ఒక లక్ష 40 వేల టన్నుల సిమెంటు అధికంగా ఉంటుందనీ, దీనివల్ల రు. 21 లక్షల సొమ్ము రాగలదని ఆయన అన్నారు. ఈ సొమ్ము అసోసియేషన్ ద్వారా మామూలు చేయబడుతోందని ఆయన ఆరోపించారు.

10 వ తరగతి పోర్షను: విద్యామంత్రికి విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 29:

గుంటూరు జిల్లాలో 10వ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి పోర్షను మినహాయించవలసిందని, విద్యార్థులలో అలజడిని నివారించవలసిందని, దాని వ్యాప్తిని అరికట్టవలసిందని కోరుతూ విద్యామంత్రికి భారత విద్యార్థి సమాఖ్య గుంటూరుజిల్లా సంఘం కార్యదర్శి శ్రీ వి. ఎస్. ప్రసాద్ ఒక లేఖ గ్రామాలు పంపారు.

ప్రాంతీయ గ్రంథాలయ మిత్ర మండలి

ప్రాంతీయ గ్రంథాలయ మిత్రమండలి సమావేశం ప్రాంతీయ గ్రంథాలయంలో శ్రీ కె.ఎస్.రామారావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతమ ప్రమరణలను ప్రాంతీయ గ్రంథాలయాలన్నింటికి అనితంగా వచ్చేలా చెయ్యాలని కోరుతూ, పిటా అత్యుత్తమ వ్యాసానికి తమ సంఘం నగదు బహుమతి యివ్వాలని సూచిస్తూ తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

గుంటూరులో బంద్‌లు

అమ్మకం పన్ను రద్దు కోరుతూ అఖిల భారత అమ్మకం పన్ను రద్దు సంఘము, శుక్రవారం భారత వాణిజ్యమండలి పిలుపునందుకుని శుక్రవారంనాడుగుంటూరు పట్టణంలో పెక్కు వాణిజ్యసంస్థలు బంద్ పాటించాయి. ముఖ్యంగా పై వాణిజ్యమండలి, అనుబంధ సంఘాల సంస్థలు బంద్‌ను పూర్తిగా పాటించాయి.

శుక్రవారంనాడు గుంటూరు పట్టణంలో లారీల బంద్ కూడా జరిగింది. గుంటూరు మండలంలో అనేక వేల లారీలు రాకపోకలు సాగియేదేదు. అయితే దుకాణాలు వాణిజ్య సంస్థలు మూసివేయబడడంతో లారీలబంద్ ఆంత ప్రముఖంగా కనిపించలేదు. లారీలకు డీజిల్ ఆయిల్ సరఫరాపై విధించబడిన ఆంక్షలను తొలగించాలని, అన్ని రాష్ట్రాలలోన లారీలకు సంబంధించిన నియమనిబంధనలు ఒకే విధంగా వుండాలని పిలుపు కోరుతున్నారు. దేశవ్యాప్తంగా సంఘం పిలుపుపైనే లారీబంద్ జరిగింది.

ఐ. ఎల్. టి డిలో యాంత్రీకరణ: సిబ్బంది ఆందోళన

విజయవాడ, కొవ్వూరు, భద్రాచలంలోని బ్రాంచీలను ఐ.ఎల్.టి.డి-కంపెనీ మూసివేయదలచిందని ఆ కంపెనీ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. బాబ్జీశ్వరావు తెలియజేశారు.

ఈచర్య వల్ల (బాటింగ్ ప్లాంటులు వెలుగోల్పుతున్నందువల్ల దాదాపు 15,000మంది పనివారలకు పనులు పోగలవని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కార్మికులకు, సిబ్బందికి సంబంధించిన మూడు ఆగ్రతేణి యూనియన్‌ల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో పైపరిస్థితిపట్ల ఆందోళన వ్యక్తం చేసినట్లు కూడా ఆయన తెలిపారు.

ఈ సమస్యలపట్ల చర్చించడానికి నవంబర్ 18న గుంటూరులో జరిగే సంయుక్త సభకు కేంద్ర ట్రేడ్‌యూనియన్ నాయకులు అభ్యర్థించబడుతున్నట్లు కూడా ఆయన తెలిపారు.

హాస్టళ్ళలో వుండని నిమ్నజాతి విద్యార్థులకు సహాయనికై విజ్ఞప్తి

సాంఘికసంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూల్‌సిస్టంలను ప్రభుత్వం పెంచుతున్నప్పటికీ వాస్‌రెసిడెన్షియల్ విద్యార్థులకు ఆ సదుపాయంలభించకుండా వుందని, వీరికి కూడా స్కూల్‌సిస్టం పెంచవలసిందని భారత విద్యార్థి సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విభాగ కార్యకర్త శ్రీ వి. ఎస్. ప్రసాద్ నిన్న విజ్ఞప్తి చేశారు.

"కాకతీయ పట రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి"

హన్మకొండ, అక్టోబరు 29:

కాకతీయ విశ్వవిద్యాలయం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ పరంగల్లు జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎల్. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ ఒక ప్రకటనలో విమర్శించారు. యు. జి. సి. గుర్తింపు లేనందున పలువురు విద్యార్థులను ఉత్తరాది విశ్వవిద్యాలయాలోల్లో అడ్మిషన్లు నిరాకరించబడిందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం పట్ల వ్యతిరేక వైఖరి వున్నదని విశ్వవిద్యాలయం గుర్తింపుకు అవసరమైన నిధులను మంజూరు చేయలేదని శ్రీ ప్రసాద్ విమర్శించారు.

వెంటనే తగిన చర్యలు గైకొనకపోతే విశ్వవిద్యాలయం గుర్తింపు కోసమే గాక, శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వం పరవానికి కూడా విద్యార్థులు ఉద్యమం ప్రారంభించగలరని ఆయన హెచ్చరించారు.

కరక సిమెంట్ పైప్ కంపెనీకి శంకుస్థాపన

నల్గొండకు సమీపంలోని చర్లపల్లి గ్రామంలో నిర్మిస్తున్న కర్షక సిమెంట్ పైప్ కంపెనీకి శాసన సభ్యుడు శ్రీ జి. మోహన రెడ్డి శంకుస్థాపన చేశారు. జనతాపార్టీ నల్గొండ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ పైప్ కంపెనీ నిర్మాణానికి రు. 6 లక్షల వ్యయం అవుతుందని అంచనా. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయ సంస్థ ఇతర ఆర్థిక సహాయ సంస్థలు ఈ మంత్రాన్ని అప్పుగా అందజేశాయి. ఈ యూనిట్‌లో వ్యవసాయరంగంలో నేద్యానికి వినియోగించే పన్నెప్పులు, దానికి సంబంధించిన అనుబంధ పరికరాలు ఉత్పత్తి అవుతాయి.

ప్రేమ్‌చంద్ శతజయంతి

అనంతపురం బాలల గ్రంథాలయం ఆధ్వర్యమున పట్టణంలో ప్రముఖ హిందీరచయిత స్వర్గీయ ప్రేమచంద్ శతజయంతి సందర్భంగా 'ప్రేమచంద్ సాహిత్య సదస్సు' జరిగింది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ సైన్సు మహిళా కళాశాల హిందీ ఉపన్యాసకురాలు కుమారి కె. ఇందుమతి సదస్సుకు అధ్యక్షత వహించారు. శ్రీ బద్వేలు రమేష్, శ్రీ టి. కార్తికేయశర్మ ప్రభృతులు ప్రేమచంద్ సాహిత్యాన్ని వివరించారు. బాలల గ్రంథాలయాధికారి శ్రీ బి. నారాయణ రెడ్డి వందన సమర్పణ చేశారు.

కంటిన్‌జెన్సీ ఉద్యోగుల సంఘము

కడపజిల్లా కమలాపురం తాలూకాకంటిన్‌జెన్సీ ఉద్యోగుల సంఘసమావేశము జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగినది. కన్వీనరు శ్రీ యస్. నాగరాజు సభ్యులకు స్వాగతము పలికారు. జిల్లా ఉపాధ్యాయ పెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆంజనేయులు సపోర్టు ప్రతినిధిగా హాజరైనారు. అనంతరం శ్రీ యస్. నాగరాజు అధ్యక్షులుగా, శ్రీ వి. కులాయిస్వామి ప్రధాన కార్యదర్శిగా ఏక గ్రీవంగా ఎన్నికయినారు.

కల్యాణదుర్గంలో సాహిత్యసభ

స్థానిక సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో కోటలోని శివాలయంలో సాహిత్య సమావేశం జరిగింది.

'విద్యచ్చిరోమణి' 'సరసకవిరత్న' శ్రీ రూపాపతారం నారాయణ శర్మ మన దేశ నామమైన 'భారతము' భారత రామాయణ భాగవతాలకు సంకేతంగా పరిగణించవచ్చునని, మన సంస్కృతికి ఈ గ్రంథాలే మూలస్తంభాలని పేర్కొన్నారు.

సాహితీ బంధు శ్రీ తూముకుంటలిమ సేనరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రంగనాథం వందన సమర్పణ చేశారు.

అనంతపురం ఫిల్ము సొసైటీ మూడోవార్షికోత్సవం

అనంతపురం ఫిలిం సొసైటీవారు నవంబరు 11న మూడవ వార్షికోత్సవం జరుపుకొంటారు. కన్నడ చిత్రాలతో పాటు శ్రీ కె. వి. రెడ్డి తీసిన భక్తపోతన తెలుగుచిత్రాన్ని ప్రదర్శిస్తారు. అంతర్జాతీయ సంస్థ బహుమతి గ్రహీత శ్రీ టి. ఎస్. నాగభూషణం ముఖ్య అతిథిగా వస్తారు.

రాజేంద్రనగర్ బాలికా ఉపాధ్యాయుల ధర్నా

పంచాయతి సమితి శాఖ రాజేంద్రనగర్ బ్లాకు పరిధిలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో రాష్ట్రసంఘం ఆదేశానుసారంగా సమితి కార్యాలయం ఎదుట ప్రశాంత వాతావరణంలో ధర్నా కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు.

ప్రభుత్వం పురస్కారాలు జరిపినెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల స్కేలులను రెండవ శ్రేణి భాషా పండితుల స్కేళ్ళకు సమానం చేయాలని కోరుతూ నినదించారు.

ఈ సమస్య పరిష్కారం జరిగేవరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేసి సమరాన్ని కొనసాగించాలని వారు శపథం చేశారు.

మెటవ్వనాయంలో రైతులకు శిక్షణ

కడపజిల్లా కమలాపురం తాలూకాలోని వీరపునాయుని పల్లె గ్రామంలో నవంబరు 31న, నవంబరు 1న — 2 రోజులు రైతులుమెట్ట వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇస్తారు.

రాయలసీమ గ్రామీణ బాంకి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కార్యక్రమానికి కడప జిల్లా కలెక్టరు శ్రీ జి. నిరంజనరావు అధ్యక్షత వహిస్తారు. మునిసిపల్ సిండికేట్ బాంకు చీఫ్‌మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఆర్. రఘుపతిరావు ప్రారంభోత్సవం చేస్తారు. అనంతపురంమెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రీయ నిపుణులు, వ్యవసాయ పశు సంవర్ధక శాఖ ఉద్యోగస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామీణ బాంకులచే ఎన్నికకాబడిన రైతులకు శిక్షణ ఇస్తారని సమాచార పౌర సంబంధశాఖ వారు తెలిపారు.

హరిజనవాడలలో మొక్కలు పెంపకం

కడపజిల్లా కమలాపురం తాలూకాలోని స్థలాలు సేవా కార్యక్రమము అనే పథకం క్రింద గృహనిర్మాణాలు పూర్తి అయిన 12 గ్రామాలలోని హరిజన వాడలలో 752 మొక్కలు నాటబడినవని వ్యవసాయశాఖాధికారి శ్రీ బాలిరెడ్డి తెలియ జేశారు.

ఈ పథకం క్రింద గృహాలు నిర్మించిన మీరాపురం, వెదురూరు, టి. నిదిపిరాళ్ళు, నల్లింగాయపల్లె, టి. సుంకేసుల, చిన్నచెప్పలి టపాలెం, సోట్లదుర్తి, — యస్ పాలెగిరి, రామచంద్రాపురం, దేవరాజపల్లి, కొండాయపల్లి పారిజన వాడలలో 362 కొబ్బరి మొక్కలు 390 నన్న నిమ్మమొక్కలు సమితి ద్వారా ఇటీవల సరఫరా చేయబడి నాటబడినట్లు ఆయన తెలిపారు.

గాయదుర్గంలో పక్షత్వపు పోటీ

రాయదుర్గం లయన్స్ క్లబ్‌వారు స్థానిక జూనియర్ కళాశాలలో జక్యరాజ్యసమితి దినము సందర్భంలో జరిపిన వక్తృత్వ పోటీలు కే. యస్. గరుమూర్తి అధ్యక్షతన జరిపారు. మునిసిప్ శ్రీ మారుతి ప్రసాద్ శర్మ స్టేటు బ్యాంక్ ఏజెంట్ శ్రీ క్రిష్ణమూర్తిరావు, న్యాయవాది శ్రీ అనంతరామాచార్లు, కాలేజి అధ్యాపకులు శ్రీ కృష్ణమూర్తి జడ్జీలుగా వ్యవహరించారు. పోటీలలో 30 మంది బాలబాలికలు పాల్గొన్నారు. మొదటి బహుమతి కుమారి వసంతలక్ష్మి రెండవది నాగలక్ష్మి మూడవది టి. వైదేహి గెలుచుకున్నారు. ఇతర 7 మందికి ఉచిత బహుమతులు అధ్యక్షులు శ్రీ గరుమూర్తి పంచిపెట్టారు. అనంతరరామాచార్ల అభినందనలతో సభ ముగిసింది.

పలెపల్లెకు బస్సు సౌకర్యం

పల్లెపల్లెకు బస్సు పథకముక్రింద నల్లగొండ నుంచి చింతపల్లి వరకూ కొండూరు బస్సు సర్వీసునకు జీపారు రాష్ట్ర గ్రామ వికాస శాఖమంత్రి శ్రీ రాంబిలాస్‌సింగ్ ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రంలో పంచాయతిరాజు శాఖ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, ప్రశంసించారు. శ్రీ యం. రామమోహనరావు డిప్యూటీ కలెక్టరు సేనేజరు స్వాగతం పలికారు. శ్రీ ఎం.బాగారెడ్డి రాష్ట్ర పంచాయతీ రాజు శాఖమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ పి. గోవర్ధన రెడ్డి ఎం. ఎల్. ఎ. శ్రీ టి. అనంతరెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. అశోక్ కుమార్ జాయింటు కలక్టరు శ్రీ పి. ప్రసాదరావు తహసీలుదారు పాల్గొన్నారు. శ్రీ సి. పాండురంగమూర్తి డిస్ట్రిక్టు మేనేజరు వందన సమర్పణ చేశారు.

హరిజనులకు బహుమతులు

కమలాపురం తాలూకా వీరపునాయుని పల్లె రాయలసీమ గ్రామీణ బాంకి పరిధిలోని హరిజనులకు రు. 20000లు పంపిణీ చేశారని బాంకు మేనేజరు శ్రీ యం. ఆత్మారావు తెలియ జేశారు.

హరిజనుల వృత్తిపనికిగాను 18 మందికి సైకిలు షాపు పెట్టుకొనుటకుగాను ఒకనికి మొత్తం కలిపి రు. 20000 లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

చేనేత సహకార సంఘం వార్షికసభ

దేవరకొండ చేనేత సహకార సంఘం 30వ వార్షిక మహాసభను మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ ప్రారంభిస్తూ సంఘటిత కొరకు ఐక్యముగా కృషి చేసి అభివృద్ధి కార్యక్రమాలను చేబట్టి బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడాలని ఉద్బోధించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ రాచిరాల పాపయ్య వార్షిక నివేదిక, బాలన్స్ షీటు 1979—80 అంచనా బడ్జెటు సమర్పించగా దానిని ఏకగ్రీవముగా ఆమోదించారు. శ్రీ శాయిని శ్రీశైలం, శ్రీ సోమలస్వామి, శ్రీ శిలువేరు సాంబయ్య, శ్రీ పగిడిమర్రి చంద్రమౌళి ప్రసంగించారు. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పుష్ప నారాయణ వందన సమర్పణ చేశారు.

ఉరవకొండలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

ఇక్కడి సమాచార, పౌర సంబంధశాఖ ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమిష్ట ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఆవరణలో ఐక్యరాజ్యసమితి దినోత్సవము శాసనసభ్యులు శ్రీ ఆర్. వేమన్న అధ్యక్షతన జరిగింది. తొలుత తాలూకా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ పరిచయ వాక్యములు పలికారు.

ఐక్యరాజ్యసమితి సమాచార కేంద్రము, ఢిల్లీవారు ఐక్యరాజ్యసమితి పరిధియు అంతర్జాతీయ బాలల సంవత్సరమునకు సంబంధించిన చార్టులు, పోస్టర్లు, వివిధ ప్రచురణల ప్రదర్శనకు జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ జి. నరసింహదాసు ప్రారంభోత్సవం చేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జూనియర్ శ్రీ సంజీవరావు, దండా కేశన్న, ఉప సర్పంచ్ పి. రమేష్ నారాయణ అంతర్జాతీయ బాలల సంవత్సరములో బాలల సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గూర్చి ప్రసంగించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన వారికి పరిషత్ బాలికోన్నత పాఠశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణమూర్తి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ లిప్పయ్య వందన సమర్పణ చేశారు. తరువాత ఐక్యరాజ్యసమితి సమాచార కేంద్రమువారు సరఫరా చేసిన ఫిల్ము లను ప్రదర్శించారు.

కంబదూరు సమితి శాఖ టీచర్సు ఫెడరేషన్

అనంతపురం జిల్లా కంబదూరు సమితి శాఖ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం కల్యాణదుర్గంలోని అభ్యుదయ పాఠశాల భవనంలో శ్రీ కె. వెంకటేశ వౌదరి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటరమణ వివేదిక సమర్పించారు.

వేదాంతోపన్యాసాలు

అత్తవరం క్షేత్రం ఉమామహేశ్వర సేవాధిపతులు శ్రీ శంకరానందగిరి గురుస్వాముల వారు తమ 35వ చాతుర్మాస్య సంకల్పరోత్సవ సందర్భంగా అనంతపురం శ్రీ పార్వతీ విలయంలో జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కె. వి. రాఘవరావు అధ్యక్షత వహించారు. నిల్వలు 20 రోజులు భగవద్గీత 15వ అధ్యాయంపై ప్రవచనం జరిగింది. శ్రీ మేడా రామయ్య శ్రేష్ఠి మేడపై శ్రీ చంద్రమౌళీశ్వర పూజ గురుపూజా కార్యక్రమాలు జరిగాయి.

శ్రీ పైడి లక్ష్మయ్య అధ్యక్షతలో సభ జరిగింది. శ్రీ స్యామాలీ ఉరవకొండకు వెళ్లారు. శ్రీ మేడా సుబ్బంగారు స్వాగతం పలుకగా, శ్రీ బాల విశ్వనాథశర్మ, ఘంటసాల శ్రీనివాసయ్య ప్రసంగించారు. నిత్య కార్యక్రమములో శ్రీ సత్యనుయ్య, పీరప్ప, కొండయ్య, నర్సింజి, రంగప్ప సహకరించారు.

గిరిజన మహిళామండలి

నందికోట్కూరు తాలూకా కోళుదావాపురము గ్రామములో గిరిజన మహిళా మండలి సమావేశం జరిగింది. 79వ సంవత్సరపు కొత్త కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

ప్రసిడెంటు: శ్రీమతి డి. భాగ్యలక్ష్మి వైస్ ప్రెసిడెంటు: శ్రీమతి బి. తిరుపతమ్మ, సెక్రటరీ శ్రీమతి డి. లక్ష్మి దేవమ్మ, జాయింట్ సెక్రటరీ శ్రీమతి కె. రంగమ్మ, కోశాధికారి: శ్రీమతి కె. రమమ్మ.

ఎన్నిక అనంతరం గిరిజన మహిళా మండలి ప్రెసిడెంటు డి. భాగ్యలక్ష్మి ఆశయాలు, అభివృద్ధి కార్యక్రమములు గురించి ప్రభుత్వ సహకారము గురించి వివరించారు. అనంతరము యువజన సంఘము అధ్యక్షుడు శ్రీ డి. రఘురాముడు వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

బహుగుణను చెర్చుకోము: శేఖర్

భోపాల్, అక్టోబర్ 29:

మాజీ ఆర్థిక శాఖమంత్రి శ్రీ హేమవతి నందన్ బహుగుణను తిరిగి జనతా పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదని జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

జనతాపార్టీని వదిలివెళ్ళిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకోవడానికి వారు ప్రాయశ్చిత్తం చేయవలసిందే కాకుండా పార్టీకి వ్యతిరేకంగా లేకుండా అప్పుడు వ్యక్త పర్చినఅభిప్రాయాలపట్ల కూడా వివాన్ని ప్రకటించవలసి ఉంటుందని శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ క్రిక్కిరిసిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ బహుగుణ తిరిగి జనతా పార్టీలో చేరుతున్నారనే వాదనను ఆయన తీవ్రంగా ఖండించారు.

శ్రీ జగ్జీవన్‌రాం జనతాపార్టీలో అగ్రనాయకుడని, అదేవిధంగా వచ్చే లోకసభ ఎన్నికలలో జనతాపార్టీ విజయం సాధించిన అనంతరం శ్రీ జగ్జీవన్‌రాం మాత్రమే ప్రధాని కాగలరని ఆయన పునరుద్ఘాటించారు.

లోకసభ ఎన్నికల అనంతరం జనతాపార్టీ నాయకత్వ పదవినుండి శ్రీ రాజు తొలగించేసారని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన వ్యాఖ్యను శ్రీ చంద్రశేఖర్ ప్రస్తావిస్తూ, జనతాపార్టీ గురించి శ్రీమతి గాంధీకి సరాంతే ఎక్కువ తెలిసే దేనో చెప్పేదేముంది అని చెప్పారు.

జాతీయ స్థాయిలో జనతాపార్టీ ఏ ఇతర పార్టీతోను ఎన్నికల సర్దుబాటు చేసుకోబోదని, అయితే స్థానికంగా ఎన్నికల పొత్తు అవసరమవుతుందని తాము అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ అర్స్ పైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తున్నదని, అందువల్ల జనతా—పార్టీతో ఆయన (అర్స్) ఎన్నికల సర్దుబాటు చేసుకునే విషయాన్ని యోచిస్తున్నారని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

రాజకీయ విద్వేషంలో ఏవరికైన వేధించడం తగదని ఆయన చెప్పారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌పై ఉన్న అవినీతి ఆరోపణలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ ఉపసంహరించుకోవడాన్ని శ్రీ చంద్రశేఖర్ సమర్థించారు.

వచ్చే లోకసభ ఎన్నికలలో జనతాపార్టీ తప్పకుండా విజయం సాధించగలదని ఆయన విశ్వాసం ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకిరాగానే రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని పదవినుండి తొలగించవలసి ఉంటుందని శ్రీ చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు.

శ్రీ చంద్రశేఖర్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ లాల్‌కృష్ణ అద్వానీతోపాటు ఒక్కరోజు పర్యటనార్థం నేడిక్కడికి వచ్చారు.

మధ్యప్రదేశ్‌లో జనతాపార్టీ సుసంపన్నతగాను, పటిష్ఠంగాను ఉందని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. (హి.స.)

నక్సలైట్ ఖయిదీల పరారీ కేసులో విద్యార్థులకు బెయిల్

విశాఖపట్నం, అక్టోబరు 29:

స్థానిక కె. జి. ఆస్పత్రిలోని కైదీల వార్డులో ఇద్దరు నక్సలైట్ కైదీలు పారిపోయిన సంఘటన సందర్భంగా అరెస్టు చేసిన ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థినులు కుమారి వసుంధరాదేవి, కుమారి అనసూయకు ఇక్కడి మజిస్ట్రేట్ వ్యక్తిగత పూచీపై బెయిల్ మంజూరు చేశారు.

యావజ్జీవ కారాగారశిక్ష అనుభవిస్తున్న నక్సలైట్ కైదీలు ఆస్పత్రిలో కైదీల ఆస్పత్రిలో కైదీల వార్డులోని మరుగుదొడ్డి కిటికీ ఊచలు తెంచి పారిపోయారు.

రబీరే-ఎం. జి. ఆర్, సమావేశం

మద్రాసు, అక్టోబరు 29:

కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి శ్రీ రబీరే ఈ ఆదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను కలసి చర్చలు జరిపారు.

దాదాపు 30 నిమిషాలు సేపు జరిగిన ఈ సమావేశంలో నీరు ఎన్నికల విషయాలు గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

సంజయ్ పోటీకి అమేథీ ఇం. కాం. కార్యకర్తల అభ్యర్థన

లక్నో, అక్టోబరు 29:

ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, అమేథీ పార్లమెంటు నియోజక వర్గాల నుండి ఇందిరా కాంగ్రెసు అభ్యర్థులుగా ఇంతవరకు ఎవరూ పేరుకాస్తులు పెట్టుకోలేదు. ఈ ఉభయ నియోజక వర్గాలలోని కాంగ్రెసు (ఐ) కార్యకర్తలందరు ఇటీవల సమావేశమై కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, ఆమె కుమారుడు శ్రీ సంజయ్ గాంధీలను పోటీ చేయించడానికి తీర్మానించుకున్నారని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికలలో అమేథీనుండి శ్రీ సంజయ్‌గాంధి తిరిగి పోటీ చేయాలని నియోజక వర్గంలోని ఇందిరా కాంగ్రెసు కార్యకర్తలు పట్టుపడుతున్నారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల శ్రీ సంజయ్ ఈ నియోజక వర్గం నుండి పోటీ చేయనట్లయితే మరో అభ్యర్థిని ఎంపిక చేస్తారు

ఉత్తరప్రదేశ్‌లోని 85 లోక్‌సభ స్థానాలకు 705 మంది వ్యక్తులను ఇందిరా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పరిశీలించిందని పార్టీ ప్రతినిధి తెలియ జేశారు.

రాష్ట్ర కాంగ్రెసు (ఐ) పార్లమెంటరీ బోర్డు నవంబర్ రెండవ వారంలోగా తన అభ్యర్థుల జాబితాను కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సమర్పిస్తుంది. (హి. స.)

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్, ఏలూరు ప్రకటన

లోగడ 4—4—79 తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్‌లో వివిధ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఉద్యోగములకు సాధారణ రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరగా షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థుల నుండి వారికి కేటాయించబడిన ఖాళీలకు సరిపడు దరఖాస్తులు రానందున వారికి నిర్ణయించిన సీట్లు ఖాళీగా ఉన్నవి. వాటిని భర్తీ చేయుటకు షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థుల నుండి ఈ క్రింది షెడ్యూలు దాలా ఉద్యోగములకు పరిమిత రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఈ క్రింది షెడ్యూలు దాలా ఉద్యోగములకు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జిల్లాపరిషత్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు చిరునామాకు 7—11—79 తేదీ సాయంకాలము 5—00 గంటలలోపు తిరుగు రసీదు పొందు రిజిస్టరు పోస్టులో అందునట్లుగా పైన వివరించిన విధముగా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు అరటాపు సైజు తెల్ల కాగితముపై ఈ క్రింద వివరములతో పంపవలయును.

..... ఉద్యోగమునకు దరఖాస్తు

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు
2. తండ్రి లేక సంరక్షకుని పూర్తి పేరు [దరఖాస్తుదారు వివాహిత స్త్రీ అయినచో భర్త పూర్తి పేరు]
3. ప్రస్తుత చిరునామా
4. శాశ్వత చిరునామా
5. పుట్టిన స్థలము, తాలూకా, జిల్లా.
6. పుట్టిన తేది.
7. విద్య మరియు సాంకేతిక అర్హతలు:—
   ఎ. సాధారణ విద్యార్హతలు
   బి. వృత్తి సాంకేతిక విద్యార్హతలు. [ధృవ పత్రముల నకళ్లతో]
8. షెడ్యూల్డు కులము లేక తెగ వివరములు.
9. ఇదివరకు ఏదయిన ఉద్యోగములో ఉన్న యెడల దాని వివరములు [ధృవపత్రము నకళ్లతో]
10. ఎంప్లాయిమెంట్ ఆఫీసులో పేరు నమోదు చేయించుకున్నచో ఆ ఆఫీసు పేరు మరియు తేది.
11. అభ్యర్థి సంతకము.

షెడ్యూలు నందు చూపిన ఉద్యోగములకు షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. ఇతర కులముల, జాతుల వారి దరఖాస్తులు అంగీకరించబడవు.

షెడ్యూల్డు కులము మరియు తెగలను తెలియచేయడానికి ధృవపత్రమును ఒక గెజిటెడ్ ఆఫీసరు నుండి పొంది దరఖాస్తుకు జతపర్చవలెను. దరఖాస్తుదారు ఫలానా ఉద్యోగమునకు దరఖాస్తు అని కవరుపై స్పష్టముగా వ్రాసి పంపవలెను. అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయాణ భత్యములు చెల్లించబడును.

పై నిబంధనలకు ఎట్టి సడలింపు ఉండదు. అసంపూర్తి దరఖాస్తులు సకాలములో చేరని దరఖాస్తులు పరిశీలింపబడవు.

[సం.] ఆర్. వి. ఎస్. సూర్యనారాయణరాజు,
డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
జిల్లా పరిషత్, ప. గో. జిల్లా, ఏలూరు

షెడ్యూలు

షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారికి మాత్రమే పరిమిత రిక్రూట్‌మెంటు

కేటాయించిన ఖాళీలు

వ.నెం.	ఉద్యోగం పేరు	ఖాళీల సంఖ్య	షెడ్యూల్డు కులములవి ఎస్.సి.	షెడ్యూల్డు తెగలు ఎస్.టి.	వయసు	అర్హతలు	వేతనము వివరములు
1.	హిందీ పండితులు గ్రేడు1	1	1	—	18 సం. పైన 55 సం.లోపు	1. వోరియంటల్ పైటిలు ప్రవారక్ 2. క్వాక్ పండిట్ ట్రయినింగు 3. హిందీ బి.ఎ. ఎల్.	575—20—775—25—950
2.	హిందీ పండితులు గ్రేడు2	3	[illegible]	[illegible]	డిటో	దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు వారి రాష్ట్ర భాషా ప్రవీణ లేక దానితో సమానమైన వేరోక డిగ్రీ క్వాలిఫికేషన్ పండిట్ ట్రైనింగ్	530—15—590—20—35[illegible]
3.	రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు ఎ. తరగతి.	3	1	[illegible]	18 సం. పైన 58 సం.లోపు	బి. ఎ. ఎం. అండ్ ఎస్. ఎం. బి. బి. ఎ., డి. ఎ. ఎం. అండ్ ఎస్. ఎల్.ఎ

నాయకుల స్వార్థానికి విద్యార్థుల వినియోగం: చెన్నా రెడ్డి విమర్శ

శ్రీకాకుళం, అక్టోబర్ 29 : నేడు విద్యార్థులలో ప్రబలిపోతున్న క్రమశిక్షణా రాహిత్యానికి ప్రధానకారణం సమాజమని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

ముఖ్యంగా రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం విద్యార్థులను దుర్వినియోగపరుచుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

సమీపాన నడకొండ: లక్షల టోపాయి ఖర్చులో నిర్మించిన మహిళా కళాశాలను, నేటి ఆదివారం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఎప్పటి నిత్యవిద్యలయాల నుండి, కళాశాలలనుండి డిగ్రీలు పొందుతున్న విద్యార్థులు తమ స్వప్రయోజనానికి, సమాజ ప్రయోజనానికి రెండిటికీ ఉపయోగపడలేక పోతున్నారు. కనుక విద్యార్థి దశనుండే దేనాన్ని గ్రహించే సాంకేతిక విద్యను నేర్చుకోవాలి. డిగ్రీలు తీసుకోగానే స్వశక్తిమీద జీవించే విధంగా తమ స్థితిగతులను పెంపొందించుకోవాలి. కళాశాలలు కేవలం డిగ్రీలు మాత్రమే ఇస్తున్నాయి; కానీ జీవనోపాధిని సంపాదించే విజ్ఞానాన్ని నేర్పటంలేదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

వర్తమాన విద్యా విధానాలకి నిష్ప్రయోజనమైనవని, దానివలన దేశంలో నానాటికి నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నదని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

చిన్న తరగతులలో చదివే విద్యార్థులు కూడా ఇరవై, ముప్పై పాట్య పుస్తకాలు చదవాల్సివస్తుందని, ఈ చదువులవలన ప్రయోజనమేమీలేదని, ఈ రకమైన విద్యా విధానాన్ని మార్చి ప్రారంభ తరగతులనుండే సాంకేతిక విద్యను బోధించాలని ఆయన అన్నారు.

పెద్దబాలశిక్షనను ఉదహరిస్తూ, పూర్వం ప్రారంభ తరగతులలో దానిని ఉపయోగించే వారని, అందువల్ల విజ్ఞాన మెంతగానో పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

విజయనగరం జిల్లాలో పది లక్షల వ్యయంతో నిర్మించిన రక్షిత నీటిసరఫరా విభాగాలకి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీకాకుళంజిల్లాలోని రాజాంలో రక్షిత నీటి సరఫరా కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో లఘు పరిశ్రమలు నెలకొల్పటానికి గ్రామీణులు ముందుకు వస్తే వారికి ఆర్థిక సహాయం అందచేస్తామని డాక్టర్ చెన్నారెడ్డి హామీ ఇచ్చారు. (హి.స.)

'ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు ఎన్నికలలో పోటీచేయరు'

ఫాటిండా, అక్టోబరు 29: రానున్న లోకసభ ఎన్నికలలో ఆర్. ఎస్. ఎస్. కార్యకర్త సభ్యులెవరూ పోటీ చేయరని ఆర్. ఎస్. ఎస్. డివిజనల్ ఆర్గనైజర్ శ్రీ నరేందర్ సెహగాల్ ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. అయితే ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు ఎన్నికలలో పోటీ చేయరాదనే నిషేధం ఏదీ లేదని ఆయన అన్నారు.

లోక్‌సభ నెల్లూరు సీటు రెవిన్యూమంత్రి వివరణ

నెల్లూరు, అక్టోబరు 29: లోక్‌సభ ఎన్నికలలో నెల్లూరు రిజర్వ్ స్థానానికి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి సంబంధించి రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జవాహర్‌రెడ్డి విలేకరులతో, ముఖ్యమంత్రి, తాము శ్రీమతి ఇందిరాగాంధి అనుచరులమేనని, తాము ఉభయులూ ఆమె నిర్ణయాన్ని పాటించగలమని, ఈ విషయంలో రెండో మాటలేదని చెప్పారు. రద్దయిన లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. కామాక్షయ్య కాంగ్రెస్ (ఐ) పార్టీకి వెళ్లినవారే కాని ఏదో ఒక వర్గానికి చెందినవారు కారనే తాము భావిస్తున్నామన్నారు. అమ్మాయిగారు ప్రముఖుడుగా చెప్పబడే శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి టిక్కెట్ లభించినా, ఆయనకోసం తాము హృదయపూర్వకంగా కృషి చేయగలమన్నారు. ముఖ్యమంత్రి, తాము శ్రీమతి ఇందిరాగాంధి ఆదేశాలను అనుసరించగలమన్నారు. రద్దయిన లోక్‌సభలో ఏ సభ్యుడీ మార్పురాదన్న విధానాన్ని శ్రీమతి గాంధి ప్రకటించారని ఆయన చెప్పారు.

నూళ్లూరుపేట, వెంకటగిరి తాలూకాలను బాలాజీ జిల్లాలో చేరుస్తూ, ఆ జిల్లా సరిహద్దులను గురించి తాము ఏలాంటి ప్రకటన చేయలేదని ఒక ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు. తాలూకాల పునర్విభజనను గురించి ప్రశ్నించగా, సమీపాలు తాలూకాలు కాగలవనీ, ఇందువల్ల నెల్లూరుజిల్లాలో తాలూకాల సంఖ్య 15 కాగలదనీ అన్నారు. చిత్తూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను చేరుస్తూ నాయుడుపేట కేంద్రంగా ఒక కొత్త తాలూకా ఏర్పడగలదన్నారు. ప్రస్తుతం రాయలసీమలో ఉన్న వాలుగు జిల్లాలను ఆరు జిల్లాలుగా చేయాలని సూచిస్తూ, ఇందువల్ల పరిపాలనా సౌలభ్యం కలుగగలదన్నారు.

నాకాడులో ప్రారంభించే ఇంజనీరింగ్ కాలేజీలో ఆంతరిక్షం, మెరైన్ మొదలయిన అంశాలను కూడా చేర్చుకొన్నట్లు చెప్పారు. మరో కాలేజికి అవకాశం ఉన్నదంటూ, ఎవరయినా ముందుకువస్తే ప్రభుత్వం పరిశీలించగలదన్నారు.

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలేదని గ్రామోద్యోగులలోనూ, గ్రామ సేవకర్లలోనూ గల భావాన్ని ప్రస్తావించి, వసూలు చేయబడిన డ్రయినేజ్ సెస్‌లో ఒక శాతం మొత్తాన్ని వీరికి చెల్లించవలసి వచ్చినా తాము ఉత్తర్వు జారీ చేసినట్లు రెవిన్యూమంత్రి వెల్లడించారు.

మరో ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, తమకు ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు ఏమీ లేవని స్పష్టం చేశారు.

మంత్రికి ఇక్కడ కొద్దిగా అస్వస్థత కలుగడంతో ఆయన రెండురోజుల పర్యటన రద్దయింది.

లోక్‌దళ్ - కాంగ్రెస్ పొత్తు జనతా పార్టీకి తీసిపోదు: స్టీఫెన్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 29 : శ్రీరామచంద్రుడికి అడవులకు పంపించడం తప్ప దశరథుడికి మరో గత్యంతరం లేకపోయినట్లే, ఇందిరా కూడా ప్రజల విషయంలో కొన్ని పొరపాట్లు చేసినందుకు శ్రీమతి ఇందిరాగాంధిని అధికారంనుంచి నెట్టివేయవలసి వచ్చిందని కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ పి. ఎస్. స్టీఫెన్ నేడిక్కడ అభిప్రాయపడ్డారు.

శ్రీరామచంద్రుడికి అడవులకు పంపించడంకు దశరథుడు దుఃఖించినట్లే, దేశం కూడా శ్రీమతి ఇందిరాగాంధిని అధికారంనుండి తొలగించినందుకు పశ్చాత్తాపం చెందుతున్నదని ఆయన ఇక్కడ పార్టీ లజపత్‌నగర్ కార్యకర్తల సమావేశంలో అన్నారు.

జనతాపార్టీ అధికారం చేపట్టిన తరువాత దేశం ఒక దయనీయమైన స్థితికి చేరుకున్నదని, శాంతి భద్రతల విషయం చెప్పనక్కరలేదని, ఉత్పత్తి పడిపోయిందని, విదేశాలలో భారతదేశ ప్రతిష్ఠ క్షీణించిందని ఆయన విమర్శించారు.

పరిపాలనా సామర్థ్యం లేక జనతాపార్టీ అధికారంనుండి అనామకుల పరిస్థితులలో వైదొలగడం జరగలేదు. జనతాపార్టీని, ప్రజలు ఒక పార్టీగానే అసలు గుర్తించకపోవడంలో ఆ పార్టీ పతనం చెందక తప్పలేదని ఆయన వ్యాఖ్యానించారు.

నిలిచిన దుస్థితులన్న పార్టీలు దేశాన్ని ఎత్తిన మార్గాలలో నడించడానికి ప్రయత్నించాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

ఈరోజు కూడా అదే పరిస్థితి దేశంలో నెలకొనివున్నది. జనతాపార్టీలో పాత కాంగ్రెస్, జనసంఘ్, ప్రజాస్వామ్య కాంగ్రెస్, కొన్ని పూర్వపరిశీలనలు సోషలిస్టు పార్టీ ఉన్నాయి. ఎన్నికల తరువాత వచ్చి కూడా విందరా వందరా కావడం తప్పదు.

లోక్‌దళ్‌ది ఇంతకన్నా ఘోరమైన పరిస్థితి. ప్రధానమంత్రి ఒకటి చెప్పి, పార్టీ అధ్యక్షుడు మరొకటి చెబుతారు. ఇద్దరూ తమ ఒక రాగం ఆలాపిస్తున్నారు.

జనతాపార్టీని తాము వదిలిపోవడంలేదంటూ ఆయన అన్నారు.

పారీ నాయకుడు శ్రీ జస్టిస్ సర్దార్ తమకు ప్రకటనలు చేయడం చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నది.

లోక్‌దళ్, కాంగ్రెస్‌ల మధ్య నెలకొనిన పొత్తుపై వ్యాఖ్యానిస్తూ, ఈ పొత్తు జనతా పార్టీకి ఏమాత్రం తీసిపోయింది కాదని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ తన ప్రతి ప్రసంగంలోనూ స్వర్గీయ నెహ్రూ విధానాలను విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు తమ ప్రసంగాలలో నెహ్రూ విధానాలనే అనుసరిస్తామని ప్రతిజ్ఞలు చేస్తున్నారు. ఈ పరస్పర విరుద్ధమైన ఆలోచనా ధోరణి ఎంతవరకు కొనసాగుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

పరిపాలనా సంబంధమైన కొన్ని పొరపాట్లు జరిగివుండవచ్చునని, కానీ ప్రజాస్వామ్య, సెక్యులర్, సోషలిస్టు సిద్ధాంతాలను కాపాడగలిగిన సామర్థ్యం శ్రీమతి ఇందిరాగాంధికే ఉన్నదన్న విషయం ధృవపడిందని ఆయన అన్నారు. (హి. స.)

వింతచేప

పోర్ట్‌బ్లెయర్ (అండమాన్) అక్టోబర్29 అండమాన్ సముద్ర తీరాన ఒక విచిత్రమైన చేప దొరికింది. దాని రంగు పసుపు పచ్చగా ఉన్నది. పైగా మిలమిలా మెరిసిపోతోంది. ఎంతగా మెరుపు కాంతులను వెదజల్లుతోందంటే సముద్రంలో ఆ చేప ఉన్నంత సేపూ ప్రకాశం కాంతులీనుతూంటుంది.

ఈ చేప పొడవు 1.50 సెంటీమీటర్లు. వెడల్పు సగటున ఐదు సెంటీమీటర్ ఉన్నాయి. నాలుగు సెంటీమీటర్ల పొడవు వెడల్పులతో దాని కళ్లు ఉన్నాయి.

ప్రపంచంలో ఈ చేపలు చాలాక్కువ శాతంలో ఉన్నాయనీ, ఇవి చాలా ప్రసిద్ధి చెందిన చేపలని వీటిని మత్స్య పెంపక కేంద్రాలలో ఉంచి రక్షిస్తామని మత్స్య విభాగానికి చెందిన ప్రతినిధి ఒకరు చెప్పారు. (హి. స.)

ఈజిప్టు ఎదలలో 42 మంది మృతి

కైరో, అక్టోబరు 29: ఈజిప్టులో సంభవించిన వరదలలో 42 మంది చనిపోయారు. 25 వేల మంది నిరాశ్రయులయ్యారు. 10 వేల పశువులు చనిపోయాయి. ఈ విషయాన్ని అంతర్జాతీయ అధికారులు తెలియజేశారు.

పరిస్థితి ప్రస్తుతం అదుపులో వున్నదనీ, అయితే ఇప్పటికీ పెక్కు గ్రామాలలో వరద నీరు పరవళ్ళు త్రొక్కుతున్నదని అధికారులు చెప్పారు.

లోక్‌దళ్ తుడిచిపెట్టుకు పోక తప్పదు: బుఖారీ

న్యూఢిల్లీ, అక్టోబరు 29: కాంగ్రెసు ప్రభుత్వం మొదలుకొని జనతా ప్రభుత్వం వరకు పాలకులందరూ దేశంలోని ముస్లిములను ప్రతి చెండకుండా ఆడించి పెట్టారని జామామసీదు షాహీ ఇమాం శ్రీ అబ్దుల్లా బుఖారీ ఆరోపించారు. ఇలాంటి చర్యలను ఇకముందు సహించేదీ లేదని ఆయన హెచ్చరించారు.

సెక్యులర్ జనతా పార్టీ నాయకులు అబద్ధాలకోరులనీ, మోసగాళ్ళనీ అందువల్ల ఆ పార్టీ పూడ్చుకుపోయిందనీ, ఈ లోక్‌దళ్ కూడా తూడ్చి పెట్టుకుపోగలదని ఆయన జోస్యం చెప్పారు.

శ్రీ ఇమాం బొంబాయి నుండి వెలువడే ఒక హిందీ వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ముస్లింలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవు లిచ్చి జోకొట్టడానికి ప్రయత్నం జరిగిందని, ఇకముందు ముస్లిములు ఆత్మరక్షణార్థం ఎదురుకాల్పులు జరిపారు. 10 నిముషాలసేపు జరిగిన ఈ జరిపారు. కాల్పులలో భారత సరిహద్దు రక్షక దళంవారు ఎవ్వరూ చనిపోలేదు.

పాకిస్తానీ పౌరులు ఆయుధాలు గడ్డి కోసుకోవడానికి దొంగచాటుగా భారత భూభాగంలోకి ప్రవేశించారు. అయితే భారత సరిహద్దు దళంవారు వారి గడ్డి కోసుకోనివ్వలేదు. పాకిస్తానీలను వారి భూభాగంలోకి నెట్టివేశారు. ఆ వెంటనే పాకిస్తానీ సైనికులు తెలికపాటి తుపాకులతో మన వారిపై కాల్పులు జరిపారు.

జమ్మూలో భారత చౌకీపై పాకిస్తానీ సైనికుల కాల్పులు

శ్రీనగర్, అక్టోబరు 29 : శుక్రవారంనాడు పాకిస్తానీ సైనికులు భారత చౌకీపై కాల్పులు జరిపారని అధికారులు నేడిక్కడ అందిన సమాచారాన్ని వెల్లడించారు.

జమ్మూ ప్రాంతంలోని పూంచ్‌లో ఆదివారం సమీపంలోని భారత చౌకీపై పాకిస్తానీ కాల్పులు జరిపారు. భారత సరిహద్దు భద్రతాదళాలు ఆత్మరక్షణార్థం ఎదురుకాల్పులు జరిపారు. 10 నిముషాలసేపు జరిగిన ఈ కాల్పులు జరిపారు.

దేశంలో పాకిస్తాన్ పరిస్థితి తలఎత్తితే ప్రమాదం: వెంగళరావు హెచ్చరిక

విశాఖపట్నం, అక్టోబరు 29 : దేశంలోని ప్రజాస్వామ్య విలువలను రక్షించే నిమిత్తం ప్రజలు తమవోట్లు కాంగ్రెసు పార్టీకి వేసి, అధికారంలోకి రావడానికి తోడ్పడ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు జలగం వెంగళరావు లక్ష్యపెట్టారు.

విశాఖ జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు గనుక కాంగ్రెసు పార్టీని పటిష్ఠం చేయనట్లయితే దేశ పరిస్థితి, పాకిస్తాన్‌లోలాగే ప్రమాదం ఉందని శ్రీ వెంగళరావు హెచ్చరించారు.

లోకసభ ఎన్నికల నిమిత్తం లోక్‌దళ్, కాంగ్రెసు, సి. పి. ఐ. సి. పి. ఎం. చేతులు కలిపిన దృష్ట్యా ఇందిరా కాంగ్రెసు ఎన్నికల పోరాటం సాగలదని శ్రీ రఘునాథ రెడ్డి అన్నారు. వైజాగ్ లోకసభ నియోజకవర్గం నుంచి పోటీ చేయమని కాంగ్రెసు నియోజకవర్గ నాయకత్వం నిర్ణయిస్తే దానికి తాను కట్టుబడి ఉండగలమని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెసు శాసనసభా పక్ష నాయకుడు శ్రీభట్టం రామమూర్తి చెప్పారు. కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు కూడా ప్రసంగించారు.

సి. సి. వ్యవస్థాపక కార్యదర్శి అప్పారావు మౌనకం

విశాఖపట్నం, అక్టోబరు 29: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ వ్యవస్థాపక కార్యదర్శిగా శృంగవరపుకోటకు చెందిన పరిపాలనాధికారి అప్పారావును నియమించినట్లు ఏ. సి. అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావు ప్రకటించారు.

ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా శ్రీనివాసరావు

హైదరాబాదు, అక్టోబరు 29 : ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ చైర్మన్‌గా శ్రీ ఎం. శ్రీనివాసరావును రాష్ట్ర గవర్నరు నియమించారు.

—:o:—

సభలు-సమావేశాలు

సాయంకాలం 5—15కి, సికింద్రాబాదు రైలు నిలయంలో దక్షిణమధ్య రైల్వే ఆంధ్ర లలితా సమితి సాంస్కృతిక సమావేశం అధ్యక్షులు శ్రీ కె. వి. భాస్కరరావు, వక్తలు డా. అరిపిరాల విశ్వం, శ్రీ ఎల్లోరా.

* * *

సాయంకాలం 6 గంటలకు విజయనగర కాలేజి ఆఫ్ కామర్సు విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం. న్యాయమూర్తి శ్రీ టి. లక్ష్మయ్య, హుడా చైర్మన్ శ్రీ బాలయ్య అధ్యక్షులు.

* * *

సాయంకాలం 5—15కి సచివాలయ కమిటీ హాలులో భారతీయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషను స్థానీయ సంస్థ అధ్యక్షత లో ప్రభుత్వ సలహా దారుడు శ్రీ ఎస్. జనార్దన్ కామత్ ప్రసంగం.

కార్మిక నాయకురాలు మణిబెన్ కారా మృతి

బొంబాయి, అక్టోబరు 29: ప్రముఖ కార్మిక నాయకురాలు కుమారి మణిబెన్ కారా హృద్రోగంతో చనిపోయారు. ఆమె వయస్సు 75 సంవత్సరాలు.

లోక్‌సభ నెల్లూరు సీటు రెవిన్యూమంత్రి వివరణ

నెల్లూరు, అక్టోబరు 29: లోక్‌సభ ఎన్నికలలో నెల్లూరు రిజర్వ్ స్థానానికి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి సంబంధించి రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జవాహర్‌రెడ్డి విలేకరులతో, ముఖ్యమంత్రి, తాము శ్రీమతి ఇందిరాగాంధి అనుచరులమేనని, తాము ఉభయులూ ఆమె నిర్ణయాన్ని పాటించగలమనీ, ఈ విషయంలో రెండో మాటలేదని చెప్పారు. రద్దయిన లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. కామాక్షయ్య కాంగ్రెస్ (ఐ) పార్టీకి వెళ్లినవారే కాని ఏదో ఒక వర్గానికి చెందినవారు కారనే తాము భావిస్తున్నామన్నారు. అమ్మాయిగారు ప్రముఖుడుగా చెప్పబడే శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి టిక్కెట్ లభించినా, ఆయనకోసం తాము హృదయపూర్వకంగా కృషి చేయగలమన్నారు. ముఖ్యమంత్రి, తాము శ్రీమతి ఇందిరాగాంధి ఆదేశాలను అనుసరించగలమన్నారు. రద్దయిన లోక్‌సభలో ఏ సభ్యుడీ మార్పురాదన్న విధానాన్ని శ్రీమతి గాంధి ప్రకటించారని ఆయన చెప్పారు.

నూళ్లూరుపేట, వెంకటగిరి తాలూకాలను బాలాజీ జిల్లాలో చేరుస్తూ, ఆ జిల్లా సరిహద్దులను గురించి తాము ఏలాంటి ప్రకటన చేయలేదని ఒక ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు. తాలూకాల పునర్విభజనను గురించి ప్రశ్నించగా, సమీపాలు తాలూకాలు కాగలవనీ, ఇందువల్ల నెల్లూరుజిల్లాలో తాలూకాల సంఖ్య 15 కాగలదనీ అన్నారు. చిత్తూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను చేరుస్తూ నాయుడుపేట కేంద్రంగా ఒక కొత్త తాలూకా ఏర్పడగలదన్నారు. ప్రస్తుతం రాయలసీమలో ఉన్న వాలుగు జిల్లాలను ఆరు జిల్లాలుగా చేయాలని సూచిస్తూ, ఇందువల్ల పరిపాలనా సౌలభ్యం కలుగగలదన్నారు.

నాకాడులో ప్రారంభించే ఇంజనీరింగ్ కాలేజీలో ఆంతరిక్షం, మెరైన్ మొదలయిన అంశాలను కూడా చేర్చుకొన్నట్లు చెప్పారు. మరో కాలేజికి అవకాశం ఉన్నదంటూ, ఎవరయినా ముందుకువస్తే ప్రభుత్వం పరిశీలించగలదన్నారు.

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలేదని గ్రామోద్యోగులలోనూ, గ్రామ సేవకర్లలోనూ గల భావాన్ని ప్రస్తావించి, వసూలు చేయబడిన డ్రయినేజ్ సెస్‌లో ఒక శాతం మొత్తాన్ని వీరికి చెల్లించవలసి వచ్చినా తాము ఉత్తర్వు జారీ చేసినట్లు రెవిన్యూమంత్రి వెల్లడించారు.

మరో ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, తమకు ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు ఏమీ లేవని స్పష్టం చేశారు.

మంత్రికి ఇక్కడ కొద్దిగా అస్వస్థత కలుగడంతో ఆయన రెండురోజుల పర్యటన రద్దయింది.

మాజీ కేంద్రమంత్రి శ్రీ బహుగుణతో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అర్స్, కాంగ్రెస్‌నాయకుడు శ్రీ రజనీ పటేల్.

చెరకు లభించక రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లుల ఇక్కట్లు

హైదరాబాదు, అక్టోబరు 28: సన్న కారు రైతులకు వాటాలు గల చక్కెర ఫాక్టరీలు చాల గడ్డు పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుంది. ఒక ప్రక్క నష్టాలు పెరిగిపోతుండగా వేరొక ప్రక్క ఈ ఫాక్టరీలు తమ ఉత్పాదకతకి సరిపడా చెరకు లభించక పోవటంతో ఈ ఫాక్టరీలు తమ ఉత్పాదక శక్తి లో సగాన్ని మాత్రమే వినియోగించుకుంటున్నాయి.

బెల్లం ఉత్పత్తి దారులనుండి ఈ ఫాక్టరీలు గట్టి పోటీ నెదుర్కొంటున్నాయని రాష్ట్ర సహకార చక్కెర ఫాక్టరీల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వి. బంగారురాజు వెల్లడించారు. మార్కెట్ ఈ రోజు బెల్లం ధర కిలో రు. 3, చక్కెర ధర రు. 2.70 మాత్రమే. బెల్లం తయారుచేయటానికి అయ్యే ఖర్చు తక్కువ కావటంతో బెల్లం ఉత్పత్తి దారులు చెరకుకు టన్నుకు రు. 150 గరిష్ఠం చెల్లించగలుగుతున్నారు. చక్కెర ఫాక్టరీలు టన్నుకు రు. 125 చొప్పున చెల్లించాలని భారత ప్రభుత్వం చేసిన నిర్ణయం రైతుకు అంత ప్రోత్సాహకరం కాదు. గతంలో నిర్ణయించిన రు. 160 ధర ఆకర్షణీయంగా లేనందున చెరకు పండించే ఎకరాల సంఖ్య 2,55,000 నుండి 2,08,000 కు తగ్గిపోయింది. రాష్ట్రంలోని అన్ని చక్కెర ఫాక్టరీల ఉత్పాదక శక్తి 53 లక్షలు కాగా నవంబరు సీజన్‌లో మార్కెట్‌లోకి వచ్చే చెరకు 14 లక్షల టన్నులు మాత్రమేనని అంచనావేయబడింది.

బెల్లం ఉత్పత్తి దారులు అంచే ధర శాశ్వతం కాదనీ, రైతులు త్వరితంగా డబ్బు సంపాయించుకోవాలని ఆరాటపడి తమ ఉత్పత్తిని వారికి విక్రయిస్తే, వారికి చెరకు ఉత్పత్తి దారులే దెబ్బతింటారనీ, శ్రీ బంగారురాజు హెచ్చరించారు. చక్కెర ఫాక్టరీలకు చెరకు కనీస స్థాయిలో అయినా సరఫరా అయేట్లు చూడటానికి చెరకుపై లెవీ విధించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 29: నవంబరు 13, 14 తేదీలలో ఇక్కడ జరిగే కాంగ్రెసు (ఐ) ట్రేడ్ యూనియన్ కార్యకర్తల జాతీయ సమ్మేళనాన్ని కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభిస్తారు.

మంచినీటి సరఫరా పథకాలకు రు. 20 కోటు: బాగారెడ్డి వెల్లడి

శ్రీరంగర్, అక్టోబరు 29: రాష్ట్రంలో వర్తమాన సంవత్సరంలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలకు ఇరవై కోట్ల రూపాయలు, రోడ్ల నిర్మాణానికి పదహారు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు పంచాయతీరాజ్య శాఖమంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి చెప్పారు.

సిరిసిల్లా తాలూకా ఇల్లంతకుంట గ్రామంలో ఎనభై వేల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న మిని రక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు.

బిక్కవాగు వంతెన నిర్మాణానికి కరువు నివారణపథకం నిధులకు ఖర్చు చేస్తారని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి శాసనసభ్యుడు శ్రీ పి. రాజం అధ్యక్షత వహించారు. రద్దయిన లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎం. సత్యనారాయణరావు అనంతరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని, బిక్కవాగు వంతెన నిర్మించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నొడుటు గ్రామ సర్పంచ్ శ్రీ పి. హెచ్. రాంరెడ్డి మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

కరువు నివారణపథకం క్రింద నూరు వందల బావుల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎస్. శర్మ తెలిపారు. వనికి ఆహారం పథకం క్రింద పద్దెనిమిది వేల టన్నుల గోధుమలు, బియ్యం పాఠశాల భవనాలకు బావుల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ ఎస్. శ్రీపతిరావు, శ్రీ ఎస్. కొండయ్య, కటుకూర్ సర్పంచ్ శ్రీ పి. నరసింహారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరాం గ్రామంలోని ముప్పైమంది హరిజనులకు మంత్రి ఇండస్ట్రీలాల పట్టాలను పంచిపెట్టారు. అంతకుముందు వెంకటాపూపల్లె గ్రామంలో పన్నకారు రైతుల అభివృద్ధి నిమిత్తం వేల రూపాయల ఆర్థిక సహాయంతో నిర్మించిన సామూహిక సేద్యపు బావికి శ్రీ బాగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

గాలిపల్లి గ్రామంలో బలహీనవర్గాలవారికి నిర్మిస్తున్న గుడిసెలను మంత్రి సందర్శించారు. గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. భూంరెడ్డి మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ గ్రామంలోని గండిపడిన చెరువు పునర్నిర్మాణానికి, పాటశాల భవనం మరమ్మతులకు ఆర్థిక సహాయం అందచేయగలమని శ్రీ బాగారెడ్డి హామీ ఇచ్చారు.

జవాలిపేట గ్రామ సర్పంచ్ శ్రీ ఎ. లక్ష్మారెడ్డి మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

భీంపేట గ్రామంలో జరిగిన బహిరంగ సమావేశంలో శ్రీ బాగారెడ్డి ప్రసంగించారు. ఆ గ్రామ హరిజనులు ఇండ్ల స్థలాలను మంజూరు చేయవలసిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. (హి.స.)

కర్నూలు జిల్లాలో రు. 2.5 లక్షల ఖర్చుతో హరిజన కాలనీల విద్యుదీకరణ

కర్నూలు, అక్టోబరు 29: కర్నూలు జిల్లాలో హరిజన, గిరిజన కాలనీలలో విద్యుత్ సరఫరా, వీధి లైట్లకు గాను రు. 2.5 లక్షలు మంజూరు అయినట్లు అధికారులు వెల్లడించారు.

ఆదోని తాలూకాలో 17 గ్రామాలలో 1,110 బడిసెల నిర్మాణం పూర్తి అయ్యాయని, అందులో 6 గ్రామాలు సమితికి, మిగిలినవి మునిసిపాలిటీకి చెందినవని తెలిపారు. తిక్కుండ తాలూకాలో కలుమల్లలో 16, దూదేకొండలో 12, పగిడిరాయిలో 3, జూటూరులో 15, దేవనకొండలో 20, నలగొండలో 3 గుడిసెలు మొత్తం 69 గుడిసెలు పూర్తి అయ్యాయి.

ఆలూరు తాలూకాలోని హాలిగొండలో 77, బిణిగేరి 47, చిగిలిలో 10, మద్దిలిం దపాళ్ళలో 30, అమృతాపురంలో 10, అర్ధగేరిలో 25, ఎల్లారిలో 15, మొత్తం 248 గుడిసెల నిర్మాణం పూర్తి అయింది.

ఎమ్మిగనూరు తాలూకాలో రచ్చమర్రిలో 104, కంబదహాళలో 50, కల్లుదేవరకొంటలో 10, నాగలదిన్నెలో 11, చిలకలదొనలో 5, మంచాలలో 10, దైవందిన్నెలో 60, నందవరంలో 62, సోగనూరులో 30, మొత్తం 342 గుడిసెలు నిర్మాణం జరిగింది. పై గ్రామాలలోని మొత్తం జిల్లాలో 142 గ్రామాలలో 5,622 గుడిసెలలో బాటు రోడ్డు కూడ వేయబడినాయి. ఈ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు, వీధి లైట్లకు రు. 2.5లక్షలు మంజూరుఅయింది. అందులో షెడ్యూలుకులాల గ్రామాలకు రు. 1.5 లక్షలు, షెడ్యూలు తెగల కాలనీలలో రు. 1 లక్ష మంజూరు చేయడం జరిగింది.

కర్నూలు అక్టోబరు 29: ఇక్కడకు 25 కి. మీ. దూరంలోని పూడూరు గ్రామంలో బోయ లోకేశ్వరయ్యను ఇద్దరు వ్యక్తులు హారణాయుధాలతో కొట్టి హత్య చేశారు. కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

బస్సు ఛార్జీలు తగ్గించాలని ఆర్. టి. సి. ఉద్యోగుల విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబరు 29: బస్సు ఛార్జీలు పెంచినందుకు ఆర్.టి.సి. ఉద్యోగుల యూనియన్ కర్నూలు శాఖ నిరసన తెలియజేసింది. బస్సు ఛార్జీల పెంపుదలను వెంటనే తగ్గించాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. బస్సు ఛార్జీలను పెంచినందుకు అధికారులు ఇతర సంఘాలతో చేతులు కలపాలని ఉద్యోగులు తీర్మానించారు. కొన్ని రూట్లలో ప్రయివేట్ బస్సు యజమానులు బస్సులను నడిపేందుకు ఆర్. టి. సి. అనుమతి ఇవ్వడాన్ని ఖండించారు. యూనియన్ కార్యదర్శి శ్రీ కె. అయ్యస్వామి యూనియన్ కార్యకలాపాలను వివరించారు. (స్వ. వి.)

వింతచేప

పోర్ట్‌బ్లెయర్ (అండమాన్) అక్టోబర్29 అండమాన్ సముద్ర తీరాన ఒక విచిత్రమైన చేప దొరికింది. దాని రంగు ప

గంటల పంచాంగం

1979 అక్టోబర్ 30 మంగళవారం
శ్రీ సిద్ధార్థనామ సంవత్సర కార్తీక శుద్ధ దశమి: రా. 1—20, భద్ర ఉ. 2—23 వర్జ్యం రా. 9—30 ల 10—32 కు.

1979 అక్టోబర్ 31 బుధవారం శుద్ధ కార్తీక రా. 10—41, తదియ ఉ 12 36, వర్జ్యం సా. 6—28ల 7—50 వ.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1948 - 1974)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరవరించిన
పరవర యుత్రియము తన మనంబునకుం
దొరలుకు నవి సేయుకునికి
నలాయణుడు మదిం దర్మపథములెల్లన్.
(మహాభారతము.)

శ్రీ సిద్ధార్థనామ సంవత్సర శుద్ధ దశమి
మంగళవారం

చరణ్ సింగ్ ప్రతివాదన

తమ పార్టీ లోక దళం, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య పోరాడుచుదురానికి అవకాశాలు లేక పోలేదని ప్రధాన మంత్రి చరణ్‌సింగ్ అన్నారు. దాబోయే ఎన్నికలు కొన్ని "మౌలిక సమస్యల" విషయమయి చర్చ జరగటానికి వీలు కల్పించగలవని కూడా ఆయన అన్నారు. శ్రీ సింగ్ రాజకీయాలు ఆయన కొంత చంచల మనస్కులని నిరూపిస్తాయని కొందరి అభిప్రాయం. దీనిని గురించి ఇప్పటికే చాలా వ్యాఖ్యానం వెలువడింది. ఇంకా వెలువడుతుంది. అయితే, ఆయన సిద్ధాంతాలకి సంబంధించిన వాదాలని కొన్ని టిని ఎప్పుడు నొక్కి చెబుతూ ఉంటారు కనుక వాటిని పరిశీలించటం అవసరం. భారత దేశంలో ఎక్కువమంది గ్రామాలలో ఉంటున్నమాట నిజం. వీరిలో అధిక సంఖ్యాకులు వ్యవసాయంమీద ఆధారపడుతున్నమాట కూడా నిజమే. ఇక అతిబీదదేశం అయిన భారతదేశంలో ఎక్కువ దారిద్ర్యంతో బాధపడుతున్నవారు పల్లె ప్రాంతాలలోనే జీవిస్తున్నారన్న మాటని ఎవరూ కాదనలేరు. కాబట్టి సమాజ సంగతి ఎలాగ ఉన్నప్పటికీ మహాత్మా గాంధీ బతుకుంటే వారి స్థితిని గురించి భారతీయులలో కొత్త చైతన్యం కలిగించారు కాబట్టి జాతీయోద్యమంలో గ్రామప్రాంతాలవారిని అశ్రద్ధ చెయ్యటం జరిగిందని అనటానికి వీలులేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం కింద కాంగ్రెసువారు పెద్ద అభివృద్ధి ప్రణాళికలని మొదలు పెట్టారు. వీటిలో వ్యవసాయానికి తగిన ప్రాముఖ్యం లభించలేదన్న రోపణ సుమారు ఒకటి, ఒక టన్నర దశబ్దంకింద వినపడటం ప్రారంభించింది. పెద్దప్రాజెక్టుల వలన ప్రయోజనాలు తక్కువ అని పండిత నెహ్రూ అంతే కాకుండా అభిమానుల విదేశీ సోషలిస్టులు కొందరు అనేవారు. ఇటీవల కొంత కాలంగా కొందరు ఆర్థిక, రాజకీయవేత్తలు ఒక వాదానికి అధిక ప్రచారం కల్పిస్తున్నారు. కొన్ని పెద్దప్రాజెక్టులు, పరిశ్రమలు నెలకొల్పినంతమాత్రాన ఒక దేశంలోని సమాజంలో వాటివలన అనుకున్నట్లే ప్రయోజనాలు అందరికీ అందుబాటులో ఉండవని వీరు మరీ మరీ చెబుతున్నారు. ప్రజాళికలని నిర్మించేవారి ఆశయాలు ఫలించి తీరాలని ఎక్కడా దర్శనం ఇవ్వటం లేదు. తరచు వినబడుతోంది. నగరాలలో జీవించేవారు, గ్రామాలలో ఉద్యోగాలు చేసేవారు, ప్రభుత్వోద్యోగులు మొదలయినవారి పరిస్థితి, గ్రామాలలో వ్యవసాయం చేసుకునే వారి పరిస్థితికన్నా మెరుగుగా ఉందని అనుకుంటే అదీ అంగీకరిస్తున్నారు. శ్రీమతి గాంధీ ఒక విధంగా ఇటువంటి భావాలని బాగానే ప్రచారం కల్పించారు కాని శ్రీ చరణ్‌సింగ్ అమెరికన్లా స్పష్టంగా వాటిని వర్ణించగలుగుతున్నారు. ఆయన చెప్పే విషయాలు పాశ్చాత్య దేశాలలో, అక్కడి పరిస్థితులకి తగినట్లుగా, బాగా చర్చించబడుతున్నాయి. ఒకపక్క శ్రీ గాల్‌బెరైత్, మరొకపక్క శ్రీమతి థాచర్ ఎన్నో "మౌలిక ప్రశ్న"లని లేవదియ్యగలుగుతున్నారు. అధికారంలో ఉన్నవారి అనుమతిలేనిదే చర్చ వీలుకాని రాజ్యాల సంగతి వేరుకాని, శ్రీ మాన్‌బ్రెయిగి కాలంలో చీనాలో కొన్ని "మౌలిక ప్రశ్నలు" తలెత్తినట్లు ఉమ్మడికోవాలి. అయిన అనమయ అనంతరం చీనాలో కొత్తప్రణాళికలు వస్తున్నాయని కూడా ఈ సందర్భంలో గుర్తు చేసుకొనటం మంచిది. కొందరు రాజకీయవాదులు పండిత నెహ్రూ పేరుని ఒక మంత్రంలాగ వాడుతూన్న శ్రీ చరణ్‌సింగ్ ఉమ్మడి కుటుంబాలకి వ్యతిరేకిగా కొందరు చిత్రిస్తున్నారు. ఇది సరికాదు. శ్రీ సింగ్ లేవదీస్తున్న ప్రశ్నలు దాలా ముఖ్యమయినవి, వాటిని అన్ని పార్టీలవారూ చిత్తశుద్ధితో పరిశీలించటం అవసరం.

మదర్ థెరిస్సా 'నిర్మల హృదయ భవన్'

నైరోబీ, మొగాదిషు అనాథుల గ్రహీత, పోప్‌జాన్ శాంతి బహుమతి గెలిచిన పద్మశ్రీ మదర్ థెరిస్సాకు 1979 సంవత్సరము నోబెల్ శాంతి బహుమతి లభించింది. 1910వ సంవత్సరము ఆగస్టు 27వ తేదీన యుగోస్లావియాలోని స్కోప్‌జీ ప్రాంతములో జన్మించిన మదర్ థెరిస్సాకు 69 సంవత్సరములు నిండినవి. నోబెల్ శాంతి బహుమతి పొందిన వారిలో అరవ మహిళ మదర్ థెరిస్సా అసలు పేరు అగ్నెస్ గోంగ్జా బొజాగ్షు. రోగులకు, అనాథులకు సేవ చేస్తూ తద్వారా భగవంతునికి సేవ చేయాలనే సంకల్పముతో మొట్టమొదటగా 1950 నవంబరు 21వ తేదీన కలకత్తాలో మిషనరీ ఆఫ్ చారిటీ సంస్థ 'నిర్మలహృదయ భవన్' సేవాలయమును థెరిస్సా స్థాపించింది. వ్యాధిగ్రస్తులకు, అనాథులకు శక్తివంచన లేకుండా ఉచిత సేవ చేయాలనే దృఢ సంకల్పంతో భారతదేశములో మొట్టమొదటగా కలకత్తాలో స్థాపింపబడిన 'నిర్మల హృదయ భవన్' క్రమక్రమముగా తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాలకు వ్యాపించింది. మదర్ థెరిస్సా సంస్థ ఇండియాలోనే కాక అమెరికా, యూరోప్, ఆఫ్రికా మున్నగు దేశాలలో కూడా ఉచిత సేవ చేస్తుంది. ఇండియాలో స్థాపించిన మదర్ థెరిస్సా సంస్థ తరువాతి 1963లో ప్రప్రథమముగా విదేశమైన అమెరికాలో స్థాపింపబడింది.

రోగులు, అనాథులు అత్యధికముగా నివసించే ఆంధ్ర రాష్ట్రములో మదర్ థెరిస్సా 'నిర్మల హృదయ భవన్' స్థాపించి ఉచిత సేవ చేయడము ఆంధ్రుల అదృష్టము. రోగుల అనాథుల మందిరము, ఆయిదు కోట్ల ఆంధ్రులు నివసించే ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమముగా 1972 వ సంవత్సరమున నెల్లూరులో నెలకొల్పబడింది. అనాథులు గురు నిస్సహాయులు 70 మంది రోగులు, అనాథులు ప్రతి దినము ఉచిత సేవ పొందడమే కాక ఉచిత మందులు, భోజన సదుపాయాలను కూడా పొందగలిగినారు. పొందుతున్నారు. 1973వ సంవత్సరము జూలై మాసమున విజయవాడ ఆరండల్ పేటలో సేవోద్దేశ్యంతో ఏర్పడిన మదర్ థెరిస్సా సంస్థ 1975 మార్చి మాసమున కొండరి దారల, ప్రభుత్వ సహకారముతో బందరు రోడ్డులో రాఘవయ్య పేర్కొన్న ప్రక్కన నిర్మింపబడిన భవనములో స్థిరపడింది. 1973—74 సంవత్సరములలో గుంతకల్లులో, 1977 డిసెంబరు నెలలో గుంటూరులో 1978 సెప్టెంబరు మాసములో సికింద్రాబాద్‌లో, 1979 ఆగస్టు నెలలో నల్గొండ ప్రాంతములలో మదర్ థెరిస్సా రోగుల, అనాథుల మందిరములు స్థాపించినది.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతములో అనాథులకు, అనారోగ్యానికి గురైన పేదలకు ఉచితసేవను, మందులను సదుపాయాలను సమకూర్చే 'నిర్మల హృదయ భవన్'లో 80మంది సిస్టర్స్ ఉచిత సేవ చేయుచున్నారు. వీరు అధివాసితులు. ఉచిత సేవ నందజేస్తున్న సిస్టర్స్‌కు భోజన, తదితర జీవనమునకు కావలసిన మదర్ థెరిస్సా సంస్థ అందిస్తుంది. లక్ష జీవితాలను నిరుపేదల సేవకై అంకితమొనర్చిన ఆంధ్రప్రదేశ్ థెరిస్సా రోగుల, అనాథుల మందిరములో ఉచిత సేవనందజేస్తున్న సిస్టర్స్‌లో ఆంధ్ర రాష్ట్రీయులే కాక ఆంధ్రేతరులు కూడా కలరు.

విజయవాడలోని 'నిర్మల హృదయ భవన్'లోని రోగులను స్థానిక వైద్యులు శ్రీ ప్రభాకరరావు, శ్రీమతి శకుంతలగారు ప్రతి శుక్రవారము పరీక్షించి తగు సలహాలను మందులను ఇస్తుంటారు. ప్రతి మంగళవారము 'నిర్మల హృదయ భవన్'లు కల ప్రాంతములలో స్థానిక నిరుపేద ప్రజలకు గోధుమలు, రవ్వ, మైదా మొదలగు ఆహార వస్తువులను ఉచితముగా మదర్ థెరిసా సంస్థ పంపిణీ చేస్తుంది.

అనాథ లేక వ్యాధిగ్రస్తుడో కడుపులో కూడులేక నిస్సత్తువతో రోడ్డుపై పడిపోయిన వారిని కొందరు లేకా ద్రైవరులు మా నిర్మల హృదయ భవన్‌కు చేర్చుచుందురు. "పై విధమైన హృదయ విదారక వస్తువేమునకు చూచిన ఎవరైనా ఫోన్ చేస్తే మేమే వెళ్లి శక్తి లేక వ్యాధిగ్రస్తులై పడిపోయిన రోగులను, అనాథులను మా నిర్మల హృదయ భవన్‌కు చేర్చి వైద్యుని పిలిపించి వారికి స్పృహ వచ్చేటట్లు చేసి భోజనము మందులను ఇస్తాము. అతను కోలుకొనేంత వరకు మా మందిరములోనే ఉంటాడు. తదుపరి అతనిని పంపివేయడము జరుగుతుంది. మా మందిరములో చేరే నిరాశ్రయు, నిరుపేదలలో ఎక్కువ పిచ్చివారు, కుష్ఠు వ్యాధిగ్రస్తులై యుంటారు. రోగము లోనివారికి పెట్టక పీడించి, పీడించి అతనిని పృంగడిని పంపినట్లయితే, మరణించిన వారిని మేమే దహనం చేస్తాం. దహనము చేసే ముందు మున్సిపాలిటీకి, పోలీసు డిపార్టుమెంటువారికి తెలియపరుస్తాము' అని నిర్మల హృదయ భవన్‌లో ఉచిత సేవ చేస్తున్న సిస్టర్ తెలియపరిచింది.

1977 వ సంవత్సరము ఆంధ్రలోని దివి సీమలో సంభవించిన ఉప్పెనకు గురయిన బాధితులను మదర్ థెరిస్సా పరామర్శించుటయేకాక అమె, ఆమె అనుయాయులు ఉచిత సేవలను కూడా అందజేశారు.

కరణాములు: మదర్ థెరిస్సా సేవాలయాలు అనేకానేక రాష్ట్రములకు వ్యాపించుటయే గాక ఎందరెందరికో సేవ చేయగలిగే వ్యక్తులను ప్రోత్సహిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతములలో నెలకొల్పిన మిషనరీ ఆఫ్ చారిటీ సంస్థయొక్క 'నిర్మల హృదయ భవన్' అనే అనాథ ఆలయాలకు కావలసిన ధనము, మందులు మదర్ థెరిస్సా పంపుతుంది. స్థానిక సంస్థలు దాతలు, వితరణములను కూడా అందజేస్తారు. ప్రభుత్వ సహాయమేమీ లేకుండా నిర్వహింపబడుతున్న 'నిర్మల హృదయ భవన్' స్వస్థానిక నిర్మాత, సేవా పరురాలైన పద్మశ్రీ అగ్నెస్ గోంగ్జా బొజాగ్షు (మదర్ థెరిస్సా)కు 1979వ సంవత్సరము నోబెల్ శాంతి బహుమతి లభించినందుకు భారత జాతి హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుకుంటుంది.

1015 వ సంవత్సరము మార్చి 12 వ తేదీన విజయవాడలోని నిర్మల హృదయ భవన్ ప్రాంతోత్సవ సందర్భముగా ఉపన్యసిస్తున్న మదర్ థెరిస్సా. అప్పటి కలెక్టరు శ్రీ సి. కాళాము. స్పెషలాఫీసర్ జి. సి. రావుగార్లు అసీనులయ్యారు.

-అన్నపరెడ్డి బాలరెడ్డి.

తెలంగాణా మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 29:

మార్కెటింగ్ డైరెక్టరు సేకరించిన తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయోత్పత్తుల ధరలు (క్వింటాలుకు)

వరంగల్ ధాన్యం :—		
కిడి	రు.	—
మసూరి	రు.	128.00
అక్కుళ్ళు	రు.	
హంస	రు.	103.00
సురేఖ	రు.	105.00
బాదేపల్లి :—		
కిడి	రు.	
మసూరి	రు.	
అక్కుళ్ళు	రు.	
హంస	రు.	108.00
సురేఖ	రు.	
జొన్నలు తెల్లవి	రు.	95.00
పచ్చవి—	రు.	94.00
మొక్కజొన్న (లోకల్)	రు.	92.00
పెసలు—	రు.	294.00
పేరుసెనగలు	రు.	275.00
ఉలవలు—	రు.	100.00
ఆముదాలు—		246.00
నూగులు		395,00
మిర్చి మోదటిరకం	రు.	673.00
ధనియాలు—	రు.	219.00
హైదరాబాద్—బియ్యం :		
మొదటిరకం కిడి	రు.	238.00
రెండవరకం కిడి	రు.	233.00
మొదటిరకం మసూరి	రు.	225.00
రెండవరకం మసూరి	రు.	220.00
మొదటిరకం అక్కుళ్ళు	రు.	172.00
రెండవరకం అక్కుళ్ళు		—
గోధుమ :		
బన్సీ	రు.	197.00
షరబతి	రు.	165.00
జొన్నలు :—		
తెల్లవి—	రు.	155.00
పచ్చవి—	రు.	115.00
మొక్కజొన్న (లోకల్)	రు.	110.00
రాగులు—	రు.	80.00
సజ్జలు—	రు.	100.00
పప్పుధాన్యాలు :—		
పెసలు	రు.	330.00
సెనగలు	రు.	250.00
ఉలవలు	రు.	108.00
ఆముదాలు	రు.	254.00
నూగులు	రు.	500.00
మిర్చి (మేలురకం)	రు.	780.00
వనుపుకొమ్ములు (పొట్టిరకం)	రు.	485.00
ఉల్లిపాయలు	రు.	130.00
ధనియాలు	రు.	190.00
వంతవండు	రు.	500.00
బెల్లమెదకురకం	రు.	245.00
కూరగాయలు (10 కిలోల వెల)		
మీరాలంపండీ:		
అలుగడ్డలు—	రు.	7.50
టొమేటాలు	రు.	33.00
బెండకాయలు	రు.	7.00
వంకాయలు	రు.	12.50
పచ్చిమిరప		9.00
హిస్సాంగంజ్ (మోండా మార్కెట్)		
అలుగడ్డలు	రు.	
టొమేటాలు	రు.	27.50
బెండకాయలు	రు.	9.50
పచ్చిమిరప	రు.	9.00

మాడూరి సమస్యా

(పూర్తి క్రింది మా పూరి నివాసులందరికీ ఒక వేల రోజాపాటు ఆంధ్రప్రగతిక సంవత్సరాలు, శీకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు రోడ్డులో ఏదో ఒకటి కలుపగలము. మా నివాసం పోస్టు కార్యాలయంగా మార్చితే (వాసి సంవత్సరాలు.)

మాకొడికి

మా గ్రామంలో కరెంటు లేదు, నీటి సౌకర్యం లేదు.

ఎస్. నాగభూషణం, మా కొడికి, అమ్మంపల్లి, కళ్యాణదుర్గ తాలూకా (అనంతపురం)

భైరవపట్నం

మమూరు 2500 జనాభా కల మా ఊరిలో గ్రంథాలయం లేదు, అందరికీ మడుగదాడి సౌకర్యం కూడా లేదు.

కోటిరెడ్డి, భైరవపట్నం, కైకలూరు తాలూకా (కృష్ణా)

బర్నపూర్

మా ఊరి మీదుగా పోయే బస్సన్నీ ఎక్స్‌ప్రెస్‌లే. ఒక్కటీ ఆగదు.

కె. రామస్వామి, టి. ఆర్. ఆర్ కుమారుడు, బర్నపూర్, (నిజామాబాద్).

అన్ని రాష్ట్రాలకూ వి. హెచ్. ఎఫ్. ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 29:

ఈ సంవత్సరాంతానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సేవనకు శీఘ్రంగా సందేశాలు అందేందుకు వి. హెచ్. ఎఫ్. (వెరీ హై ఫ్రీక్వెన్సీ) సిస్టంను ఏర్పాటు చేయగలమని రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ (శ్రీ ఎం. వి. నారాయణరావు వెల్లడించారు.

శ్రీ నారాయణరావు గురువారం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్రంలో 932 పోలీసు సేవనకు ఉనాయనీ, ఇంత వరకు 90 శాతం పోలీసు సేవనకు వి. హెచ్. ఎఫ్. సిస్టంను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

రాజధాని నుండి జిల్లాలకు మైక్రోవేవ్ లైన్ ద్వారా కలిపే ప్రతిపాదన ఉందనీ, దీనికి సర్వే జరుగుతోందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో 4 కంపెనీల స్పెషల్ పోలీసుల ఏర్పాటు చేసినామనీ, ఇందుకై ఎటా రు. 50 లక్షల ఖర్చు కాగలదని ఆయన అన్నారు. ఒక్కొక్క కంపెనీలో సుమారు 100 మంది పోలీసులు ఉంటారు. రాష్ట్రంలో ప్రస్తుతం 53 కంపెనీల స్పెషల్ పోలీసులు ఉనటు ఆయన వివరించారు.

రు. 21.70 లక్షల వ్యయంతో ఇంటెలిజెన్సు విభాగాని, 17.73 లక్షల ఖర్చుతో పోలీసు శాఖకు చెందిన సమాచార విభాగాని మెరుగు పరచదలిచామని శ్రీ రావు తెలిపారు.

హైదరాబాద్ టి.వి.

మంగళవారం 30-10-79

బేగం అక్బర్ పోలీస్ డివిజన్ డాక్యుమెంటరీ, క్షీరసాగరమథనం నృత్యనాటిక రామచక్రం, హిందీ కార్యక్రమం.

తేఖాలు

కొనుగోలు

ఆర్యా, మా హోటలరం కో—ఆపరేటివ్ సంఘదార ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు, సదరు ఫ్యాక్టరీకి 1975-76, 76-77, 77—78 ఈ మూడు సీజన్లకు చెరకు సరఫరా చేసిన మెంబర్లకు ప్రభుత్వం నిర్ణయించిన రేటు మెరకు మెంబర్లకు చెల్లించక సుమారు 20 లక్షలు బకాయి పెట్టి ఉన్నారు. మరియు ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు పిరిస్తున్నై బ్యాంకుల ద్వారా చెరకు ఫ్యాక్టరీకి సరఫరా చేసే పరతుపై మెంబర్లకు ఇచ్చినవి అప్పులు సుమారు 26 లక్షలు. సదరు సైకమునకు ఫ్యాక్టరీ మెంబర్లు సకాలములో చెరకు పై తీర్చిమన్నట్లుకి, సదరు సైకము ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు చేసే పరకూ బ్యాంకులకు చెల్లించవలసిన బ్యాంకుల వారు చెరకు రైతులు (ఫ్యాక్టరీ మెంబర్లు)పై దావాలు చేయుచున్నారు.

పై విషయములు ఫ్యాక్టరీ జనరల్ బాడీ సభా జేయులోను, సదరు ఫ్యాక్టరీ మేనేజిమెంటువారి దృష్టికి తీసుకురాగా త్వరలో మెంబర్లకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించి వేస్తామని, బ్యాంకులకు చెల్లించవలసిన త్వరలో చెల్లించి వేస్తామని, ఆ ప్రకారం రెండు నెలల నుండి అంటూవున్నారు కాని చెల్లించలేదు. చెరకు ఉత్పత్తికి గిట్టుబాటు లేక చెరకు రైతులు, చాలా నష్టమునకు గురి అగుచున్నప్పటికి, ప్రభుత్వమువారు నిర్ణయించిన చెరకు ధర మీరకైనా ఫ్యాక్టరీ వారు చెల్లించ తందున చెరకు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఫ్యాక్టరీ ద్వారా చెరకు రైతులు ఫ్యాక్టరీకి చెల్లించిన అప్పులు బ్యాంకుకు చెల్లించకందున రైతులు పక్కి బ్యాంకులకు చెల్లించవలసి వస్తూ ఉంది. అందువలన చెరకు రైతులు సరఫరా చేసిన చెరకునకు డబ్బు ఇవ్వరని, బ్యాంకులు అప్పు నిమిత్తం మెంబర్లు చెరకు పై తీర్చిన అప్పులు బ్యాంకులకు చెల్లించనందున ఫ్యాక్టరీయందు చెరకు రైతులకు (ఫ్యాక్టరీ మెంబర్లు) నమ్మకము పోవుచున్నది. పై విషయములు ఫ్యాక్టరీ మేనేజిమెంటువారికి, ఆంధ్రప్రదేశ్ కో—ఆపరేటివ్ సంఘదార ఫ్యాక్టరీల డైరెక్టరు వారికి అనేకసార్లు తెలియపర్చినప్పటికీ ఎవరూ ఏ చర్యా తీసికోలేదు.

మరియు ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు 1972—73 సీజను మంత్రి వారికి చెరకుమీద అందడం లేదు.

అదర్శ పాఠశాలల స్థాపించిన క్రిత్తలో అక్కడ ప్రతిదీ లగ్జరీగానే ఉంటుందని ఉపాధ్యాయులు భావించి పోటీ పడి ఆ పాఠశాలలో పనిచేసేందుకు ఇష్టపడినారు—దీన్ని చూస్తే వెనుకటి కాలానికి అంటిన పెడదం వల్ల వారు విరుత్సాహానికి లోనవుతున్నారు.

వాతావరణ పిల్లవాడికి ప్రభుత్వ స్కూలు, కార్యక్రమాలతో పాటు—బిల్లా పరిషత్ హైస్కూలు—మండల పాఠశాల వ్యవహారాలు, ఎయిడెడ్ పాఠశాలలు, కాన్వెంటులు—వంటి అనేక విధములతో తలమునకలవుతున్న బిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయానికి ఆదర్శ పాఠశాలల అధనపు బాధ్యతలు కూడా అప్పజెప్పడంతో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినట్లుగా కనపడదు. ఈ పాఠశాలల వ్యవహారాలలో జరిగే జాప్యానికి ప్రభుత్వం తప్ప ఎవరూ బాధ్యులు కారు.

వెంటనే ఒక యు. డి. సి. ఒక ఎల్. డి. సి. క్లర్కులను బిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయములో అదనంగా నియమించుట ద్వారా పై పాఠశాలల వ్యవహారాలలో జరిగే జాప్యాన్ని తొలగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

—కె. ఆంజనేయులు (ప్రధానకార్యదర్శి బిల్లా టీచర్స్ ఫెడరేషన్, పందిళ్లపల్లె, కడప)

రాష్ట్ర పంచను

ఆర్యా, స్వాతంత్ర్య సమర యోధులకు రాష్ట్ర పించను పథక నిర్ణయము వలన మన రాష్ట్ర ప్రధానామాత్యులు శ్రీ సంజీవ రెడ్డిగారు ప్రత్యేకం అభినందనీయులు.

పించను అరతులపై గల పట్టాలు రిజిస్ట్రులు తనులెట్టబడి ఉండి వాని కాపీలను ఖుజానాలో రాయాలి చేయు పీలులేకున్నదును స్వ. సమర యోధుల భయనందేళోకుగాను ప్రభుత్వంవారి పరిశీలార్థము ఈ క్రింది ప్రత్యామ్నాయ మార్గములు నివేదించుచున్నాను.

1. పెనుక మన మదరాసు రాష్ట్రం వారు వారి 1948 సం. రాజకీయ బాధితుల భూమి స్థంభాలు పథకమున 6 తెలలోపు జైలు శిక్ష, అండరు (లయలుగా సబ్ జైలు శిక్ష, రహస్యముగా కవపడక ఉండి నడిపిన ఉద్యమములు లర తగా నిర్ణయించియున్నారు. అవి అర తతి ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వ వారు రాజకీయ బాధితులను సరుకుగాను స్వాతంత్ర్యసమర యోధులను పేర ప్రించను పథకమును (పథకం) ఉన్నారు.

2. అప్పటికిని (సుమారు 30 సం.ల క్రిందట) పై శిక్షల ప్రభుత్వ రికార్డులు తనులెట్టి ఉన్నారు. కాన పని కపీలు పొంద వీలులేకుండెను. అందుపై ప్రతి బాధితుడు తన అర తత విదరముతో మన రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు యిచ్చు అర తపత్రముతో భూమిపై దరఖాస్తుల్సీకరించ అప్పటి మన పురరాష్ట్ర ప్రభుత్వంవారు ప్రతి జిల్లా కలెక్టరుగారికి అధికారములిచ్చి ఉండిరి.

3. అప్పటిలో అనగా 1948—1951 సం.ల యందు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం శ్రీ ఎస్. జి. గారి అధ్యక్షతన మన రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత అమాత్యులు శ్రీ కందుల పోలిరెడ్డిగారు కార్యదర్శిగాను ఉండి రాజకీయ బాధితుల అర తా ధృవపత్రములు యిచ్చి ఉండిరి.

4. సదరు ధృవ పత్రములు పరిశీలనలో కలక్టరుగారు సంతృప్తి అయినట్లు లకుగాను ప్రతి జిల్లాకు ఒక అధికార పత్రాల సంఘం ప్రభుత్వం నియమించుట జరిపి, కలెక్టర్లు తలూకా వారి అరు శైన రాజకీయ బాధితుల జాబితాల జారీ చేసి ప్రకటించి అప్పు చేయించుట జరిగి, వానిని ప్రభుత్వ రికార్డులగా పరిగణించి భూములు, వాని ఆధారముగ పంజారు ఖుర్రకీటిని మన ఈ ప్రభుత్వమున యిచ్చుట జరుగుచున్నది.

5. సుమారు 30 సంవత్సరముల తరువాత సదరు ప్రమాణిక జాబితాలపై ఇప్పుడు వివరణ మరల జరిపించుట వల్ల్యోప్పదము. విచారించి ప్రత్యేక పరిశీలనను కూడ అంచనాలము.

పై వివరముల దృష్టితో ప్రతి జిల్లా కలెక్టరు కార్యాలయములో అందు బాటులో గల సదరు జాబితాల జైలు అర తంను ప్రమాణికంగా పించను దరఖాస్తుల పరిశీలన ప్రారంభించి అగస్టు 15 నాటికి క్రియిటిని, అక్టోబరు2 నాటికి మరిక న్యింటిని, డిశంబరు 31 నాటికి సంపూర్ణంగా దరఖాస్తులను పరిశీలించి పించను మంజూరు ఉత్తర్వులు జారీ చేయుంత ప్రతిభించుచున్నాను.

ఇట్లు స్వా. సమర యోధులు సదరు సంఘమువారు పై ప్రత్యామ్నాయ మూచనలను ప్రత్యేకం ప్రభుత్వ దృష్టికి తీసికొనివచ్చి, డిశంబరు 31 నాటికి దరఖాస్తులన్నిటి పూర్తి పరిష్కారమునకు కృషి చేయగోరుచున్నాను.

కొంగర నారాయణరావు, మారంపూడి రేవాలి తాలూకా.

సంకుగిరి, అక్టోబరు 29 ఇక్కడకు సమీపంలోని కలపాడు గ్రామం వద్ద లోడ్ ప్రక్కన పగం కాలిన పురుష మృతదేహం కనుగొనబడింది. ఈ వ్యక్తికి 35 ఏండ్లు ఉండవచ్చు. గ్రామ మునసబు నిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

34 వ సర్గ

లోకేయదినే వాక్యం
మమ్మైత ద్రాక్షసేశ్వర
శ్రీయతాం నిర్విశంకేన
మయం మమ రావణ 25
నా మాట నీ కిష్టపడితే నేను చెప్పినట్టు నిర్భయంగా వడువు.
విజ్ఞాయేవాత్మ శక్తించ
హ్రీయతాంవ మహాబల
సీతా సర్వాన వద్యాంగీ
భార్యార్థే రాక్షసేశ్వర 26
నువ్వెంతటి బలవంతుడవైనా సరే నా మాట వినకపోతే నీకు తెలియదా? తెలుసుకోలేనప్పుడు వాటిని బయటపెట్టు. ఆ దివ్య సుందరిని సీతను నీ ప్రియురాలుగా ఎత్తుకురా

వికవ్య రావేణ శరీర జ్ఞాన్మ
ర్తతాన్ జన స్థానగతా న్నిశాచరాన్
ఖరం చ బుద్ధ్వా నిహతం దూషణం
త్వమత్ర కృత్యం ప్రతిపత్తు మరహసి 27

విన్నవుకదా నా మాటలన్నీ అన్నారామచంద్రుడు జనస్థానములో ఉన్న రాక్షసులను, ఖరదూషణాదులను దారుణంగా వధించిన తరువాత పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం కింద కాంగ్రెసువారు పెద్ద అభివృద్ధి ప్రణాళికలని మొదలు పెట్టారు. వీటిలో వ్యవసాయానికి తగిన ప్రాముఖ్యం లభించలేదన్న రోపణ సుమారు ఒకటి, ఒక టన్నర దశబ్దంకింద వినపడటం ప్రారంభించింది. పెద్దప్రాజెక్టుల వలన ప్రయోజనాలు తక్కువ అని పండిత నెహ్రూ అంతే కాకుండా అభిమానుల విదేశీ సోషలిస్టులు కొందరు అనేవారు. ఇటీవల కొంత కాలంగా కొందరు ఆర్థిక, రాజకీయవేత్తలు ఒక వాదానికి అధిక ప్రచారం కల్పిస్తున్నారు. కొన్ని పెద్దప్రాజెక్టులు, పరిశ్రమలు నెలకొల్పినంతమాత్రాన ఒక దేశంలోని సమాజంలో వాటివలన అనుకున్నట్లే ప్రయోజనాలు అందరికీ అందుబాటులో ఉండవని వీరు మరీ మరీ చెబుతున్నారు. ప్రజాళికలని నిర్మించేవారి ఆశయాలు ఫలించి తీరాలని ఎక్కడా దర్శనం ఇవ్వటం లేదు. తరచు వినబడుతోంది. నగరాలలో జీవించేవారు, గ్రామాలలో ఉద్యోగాలు చేసేవారు, ప్రభుత్వోద్యోగులు మొదలయినవారి పరిస్థితి, గ్రామాలలో వ్యవసాయం చేసుకునే వారి పరిస్థితికన్నా మెరుగుగా ఉందని అనుకుంటే అదీ అంగీకరిస్తున్నారు. శ్రీమతి గాంధీ ఒక విధంగా ఇటువంటి భావాలని బాగానే ప్రచారం కల్పించారు కాని శ్రీ చరణ్‌సింగ్ అమెరికన్లా స్పష్టంగా వాటిని వర్ణించగలుగుతున్నారు. ఆయన చెప్పే విషయాలు పాశ్చాత్య దేశాలలో, అక్కడి పరిస్థితులకి తగినట్లుగా, బాగా చర్చించబడుతున్నాయి. ఒకపక్క శ్రీ గాల్‌బెరైత్, మరొకపక్క శ్రీమతి థాచర్ ఎన్నో "మౌలిక ప్రశ్న"లని లేవదియ్యగలుగుతున్నారు. అధికారంలో ఉన్నవారి అనుమతిలేనిదే చర్చ వీలుకాని రాజ్యాల సంగతి వేరుకాని, శ్రీ మాన్‌బ్రెయిగి కాలం

గావడ్ యాంక్ ప్రాంతంలో బస్సుల రద్దీకోసం ప్రాంతంగ

హైదరాబాదు, అక్టోబరు 29: ఇటీవల రోళ్ళు రువ్విన ఘటనంగామాబాద్ ప్రాంతంలో నిలిపి వేయబడిన రోడ్ రవాణాసంస్థల బస్సుల పోకలు ఆదివారం మధ్యాహ్నం నుంచి పునరుద్ధరించ బడినాయి.

అక్కడ జరిగిన విద్యార్థులు, ఆర్. టి. సి. సిబ్బంది నాయకుల, అధికారుల సమావేశంలో భవిష్యత్తులో సిబ్బంది సర్వీసులకు సంబంధించి ఎదురయ్యే సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించు కోవాలనే అవగాహనకు దిగివచ్చిన ఆర్. టి. సి. ఒకప్రకటనలో తెలిపింది.

నవంబర్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల మహాసభ: కేశవులు వివరణ

హైదరాబాదు, అక్టోబరు 29: కాంగ్రెసు పార్టీకి వెనుక బడిన తరగతుల మద్దతు సమీకరించటానికి నవంబరురెండవ వారంలో వెనుకబడిన తరగతుల రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేయనున్నామని ఆ సమావేశాన్ని కర్నాటక ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ అర్స్ ప్రారంభిస్తారని కాంగ్రెస్ సంఘం వెనుకబడిన తరగతుల విభాగం అధ్యక్షుడు శ్రీ కే. వి. కేశవులు తెలియ జేశారు.

నవంబరు 3వ తేదీన వెనుకబడినతరగతులకు చెందిన జిల్లా స్థాయి వాయ్యకులతో తొలుత ఒక సమావేశం ఏర్పాటు చేయ నున్నట్లు ఇందిరా కాంగ్రెసుకు ఎందుకు వోటు చేయరాదు అన్న అంశాన్ని వివరించే కార్య క్రమం కూడా రూపొందించ బడుతున్నట్లు ఆయన తెలిపారు.

